తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ
fb.com/vaartha Digital
Published from Nalgonda, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Tadepalligudem, Srikakulam
10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 8+16 వెల: 6.50

మియాపూర్ లో
CMR JEWELLERY
For your golden moments !
GRAND OPENING TODAY AT 10.45 AM

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్
బంగారు ఆభరణాలపై V.A. FLAT 9% మాత్రమే
సిల్వర్ వస్తువులపై కేజీకి ₹ 12,500 తగ్గింపు

మియాపూర్ లో
CMR JEWELLERY
For your golden moments !
GRAND OPENING TODAY AT 10.45 AM

రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 25 సంవత్సరాలుగా నాణ్యతకు ప్రతీకగా నిలిచిన CMR జ్యువెల్లరీ, ఇప్పుడు హైదరాబాద్ నగరంలో తమ వైభవ పరంపరను మరింత విశాలపరచుకుని, సెప్టెంబర్ 10, 2025 న మియాపూర్‌లో ఒక 3 అంతస్థుల విలక్షణమైన స్టోర్‌ను ప్రారంభించబోతోంది.
ఆధునిక డిజైన్లు, నూతన ఆభరణ సంపద - ఇప్పుడు మీ మియాపూర్‌లో అందుబాటులోకి!

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్
బంగారు ఆభరణాలపై V.A. FLAT 9% మాత్రమే
సిల్వర్ వస్తువులపై కేజీకి ₹ 12,500 తగ్గింపు
T&C apply

BIS 916 100 % బి.ఐ.ఎస్ హాల్ మార్క్ ఆభరణాలు • వ్యక్తిగత ఆర్డరుపై జ్యూయలరీ తయారీ • పారదర్శక బిల్లింగ్ ప్రక్రియ • పరీక్షించి ధృవీకరించబడిన వజ్రాభరణాలు • తిరిగి కొనుగోలు హామీ • సులభతరమైన బంగారు కొనుగోలు పథకం • నైపుణ్యమైన స్వర్ణకారుల నుండి సేకరించిన ఆభరణాలు • జీవితకాలపు నిర్వహణ • ఖచ్చితమైన వెల • రాళ్ళ బరువు ఖచ్చితంగా మినహాయించబడును

CMR SHOPPING MALL, BESIDE INDIAN OIL BUNK, MIYAPUR X ROADS, MIYAPUR. #YourFamilyJeweller +91 88866 49538
3% నుండి V.A. బంగారు ఆభరణాలపై
సిల్వర్ రెగ్యులర్ ఆర్టికల్స్ పై తరుగు మజూరి లేదు

CMR SHOPPING MALL
The joy of life
అంగరంగ వైభవంగా
నేడే శుభ ప్రారంభం
ఉ|| గం|| 10:45 ని|| లకు
ప్రముఖ సినీతార
మృణాల్ ఠాకూర్
గారిచే జ్యోతి ప్రజ్వలన
నమస్తే హైదరాబాద్!
అతి పెద్ద ఫ్యాషన్ ప్రపంచం
అతితక్కువ ధరలతో
ఇప్పుడు మన మియాపూర్ లో
THE ONE STOP SHOP
41ST SHOWROOM
ముఖ్య అతిథులు

షాపింగ్‌మాల్ ప్రారంభకులు
శ్రీ అరికెపూడి గాంధీ గారు
శాసనసభ్యులు, శేరిలింగంపల్లి
శ్రీ డా|| దాసరి శ్రీనివాసులు గారు
రిటైర్డ్ - ఐ.ఎ.ఎస్.
స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చైర్మన్,
హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్.డి.పి.టి.)
శ్రీ శ్రీకాంత్ గారు
కార్పొరేటర్
శ్రీ మాధవరం జగదీశ్వరరావు గారు
సకుటుంబ సపరివార సమేతంగా మా 41 వ
షోరూం ప్రారంభోత్సవానికి అందర్నీ ఆహ్వానిస్తున్నాం

• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్
మియాపూర్ క్రాస్ రోడ్స్, ఇండియన్ ఆయిల్ బంకు ప్రక్కన
tadglobal.in

KANCHI, DHARMAVARAM, POCHAMPALLY, UPPADA BANARAS AND MORE
SHILPA KALA WORK SAREE MRP ₹999
GET SECOND SAREE @ 9* ONLY
AKSHYA PATTU SAREE MRP ₹1699
GET SECOND SAREE @ 19* ONLY
PARINAYA PATTU SAREE MRP ₹2699
GET SECOND SAREE @ 29* ONLY
HANDLOOM SAREES
BUY 2 @ ₹499* KERALA COTTON
BUY 2 @ ₹666* HANDLOOM COTTON
BUY 2 @ ₹799* SOMANUR HL SAREE
BUY 2 @ ₹899* VENKATAGIRI HL SAREE
BUY 2 @ ₹999* SOFT SILK SAREE
BUY 2 @ ₹999* VENKATAGIRI HL SAREE
BUY 2 @ ₹1199* ARUPUKOTTAI HL SAREE
BUY 2 @ ₹1699* KANCHI COTTON SAREE
BUY 2 @ ₹2099* KANCHI COTTON SAREE
PATTU SAREES
YAMINI PATTU BUY 2 ₹1199*
MALABAR PATTU BUY 2 ₹1499*
SOWBHAGYA PATTU BUY 2 ₹1599*
KANJEEVARAM PATTU BUY 2 ₹1799*
MEENAKSHI PATTU BUY 2 ₹1899*
GANDHARVA PATTU BUY 2 ₹2499*
MAHADEVA PATTU BUY 2 ₹2999*
KAUSHALYA PATTU BUY 2 ₹3399*
CHUDIDAR DRESS MATERIALS
DRESS MATERIAL COMBO PACK BUY 6 @ ₹999*
BUY 2 @ ₹899* COTTON PRINTED DRESS MATERIAL
BUY 2 @ ₹999* COTON WORK DRESS MATERIAL
BUY 2 @ ₹999* CHUDIDAR READY MADE
BUY 2 @ ₹1099* FANCY DRESS MATERIAL
BUY 2 @ ₹1299* READYMADE CHUDIDAR
BUY 2 @ ₹1499* STRAIGHT CUT CHUDIDAR
BUY 2 @ ₹1799* FANCY CHUDIDAR
BUY 2 @ ₹1999* PARTY WEAR CHUDIDAR
GAGRAS
DIGITAL PRINT GAGRA BUY 2 @ ₹999
FANCY GAGRA BUY 2 @ ₹1699
BRIDAL GAGRA BUY 2 @ ₹1999
MENS WEAR
BUY 4 @ ₹999* MENS DENIMS
BUY 2 @ ₹1299* COTTON TROUSER
BUY 2 @ ₹1299* MENS DENIMS
BUY 5 @ ₹999* CASUAL SHIRTS
BUY 2 @ ₹1499* FASHION DENIMS
BUY 2 @ ₹1499* FASHION TROUSERS
KIDS WEAR
GIRLS LOWER BUY 3 @ ₹499
GIRLS T-SHIRT BUY 4 @ ₹499
GIRLS COTTON FROCKS BUY 2 @ ₹599
GIRLS NIGHT SUIT BUY 2 @ ₹599
GIRLS COTTON FROCKS BUY 3 @ ₹599
GIRLS COTTON FROCKS BUY 2 @ ₹699
GIRLS COTTON FROCKS BUY 3 @ ₹699
GIRLS T-SHIRT BUY 4 @ ₹799
BOYS FASHION T-SHIRTS BUY 4 @ ₹799
U.S. POLO ASSN. SINCE 1890
GET A BACKPACK WORTH ₹6999 FOR ₹699 ON PURCHASE OF ₹10999
GET A TROLLEY BAG WORTH ₹7999 FOR ₹799 ON PURCHASE OF ₹16999
BUY 2 40% OFF BUY 1 30% OFF
*On Selected Items
ARROW USA·1851
GET ₹3000* OFF On purchase of 16999*
GET ₹2000* OFF On purchase of 12999*
KILLER this is us
GET ₹2000* OFF On purchase of 10995*
GET ₹1000* OFF On purchase of 6995*
OXEMBERG
On purchase of 2999* GET ₹1999* BACK PACK @ ₹199*
THINC
GET ₹2500* OFF On purchase of 9999*
GET ₹1500* OFF On purchase of 7999*
COOL COLORS
On purchase of 2999* GET ₹1499* BACK PACK @ ₹199*
URBAN THRIVE BUY 2 @ ₹1999*
MODE BUY 2 @ ₹1499*
*Conditions Apply
BED SHEETS
A/C BLANKET BUY 2 @ ₹199*
COTTON TOWEL BUY 5 @ ₹249*
B MILL BED SHEET BUY 2 @ ₹399*
30% OFF ON SELECTED ITEMS ONLY
BUY 1 GET 1 FREE ON SELECTED ITEMS ONLY
UPTO 51% OFF
అన్నిరకాల వస్త్రాలపై సరికొత్త స్టాక్‌తో...
CMR SHOPPING MALL
The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా
బస్‌స్టేషన్ ఎదురుగా, ఉప్పల్ 7660002086
భాగ్యలత కమాన్ ప్రక్కన, హాయత్‌నగర్ 8886607973
బస్‌స్టాండ్ ఎదురుగా, మేడ్చల్ 7799909527
BHEL సర్కిల్, HP పెట్రోల్ బంకు ప్రక్కన 8886607978
విజయ డెయిరీ ఎదురుగా, షాద్‌నగర్ 7799918624
ఇండియన్ ఆయిల్ బంక్ ప్రక్కన, మియాపూర్ క్రాస్ రోడ్స్

ఆదివారం స్పెషల్ (logo)
గత వారం సంచికపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

నల్లగొండ

: fb.com/vaartha Digital

Published from Nalgonda, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Tadepalligudem, Srikakulam

10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 8+16 వెల: 6.50

మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి 6లో

అన్ని లైబ్రరీల్లో కాళోజీ చరిత్ర గ్రంథాలు: మంత్రి జూపల్లి 7లో

నేపాల్‌లో కల్లోలం

మంగళవారం కఠ్మాండులోని పార్లమెంటు భవనానికి నిప్పంటించి పెద్ద ఎత్తున ఆందోళన జరిపిన నిరసనకారులు

● హింసాకాండతో దద్దరిల్లిన హిమాలయ దేశం ● అవినీతి, సోషల్ మీడియా బ్యాన్‌కు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు ● అధ్యక్షుడు, ప్రధాని, మంత్రులు రాజీనామా ● వారి ఇళ్లపై దాడులు జరిపిన నిరసనకారులు ● మాజీ ప్రధాని ఝులానా సతీమణి హత్య ● దుబాయికి వెళ్లేందుకు ప్రధాని ప్రయత్నం ● పాలన సైనికుల చేతుల్లోకి!

కఠ్మాండు, సెప్టెంబరు 9: నేపాల్‌ను ఇపుడు సోషల్ మీడియా బ్యాన్‌పై ఉన్న వ్యతిరేకతతోపాటు నెపోకిడ్ రూపంలో మరోఉద్యమం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయ సంక్షోభంలోని నేపాల్‌చేరింది. ఆందోళనల్లో నిరసనకారులు సోషల్‌మీడియా బ్యాన్‌నుఎత్తివేసినాకూడా ఎక్కడా తగ్గలేదు. మంత్రులు, ప్రధానులు, అధ్యక్షుడి వ్యక్తిగత నివాసాలను కూడా దగ్ధంచేస్తున్న ఆందోళనకారులు మంత్రులను పరుగులు పెట్టించి ఎగిరితన్ని మరీ కొడుతున్నారు. ఆందోళనకారుల అరాచకానికి వెనుకంజ వేస్తున్న మంత్రులు రమేష్ లేఖక్; రామ్‌నాథ్ అధికారి, ప్రదీప్ యాదవ్ తదితరులతోపాటు అనేక మంది ఎంపిలుకూడా రాజీనామాలు అందచే >>5

మంగళవారం కఠ్మాండులో పెద్ద ఎత్తున ఆందోళన జరిపిన నిరసనకారులు

ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

ఎన్డీయే అభ్యర్థిదే విజయం 152 ఓట్ల ఆధిక్యత

19 మంది క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఇండియా కూటమి అనుమానం

మొత్తం ఓట్లు: 781, పోలయినవి : 767
చెల్లని ఓట్లు : 15
ఎన్డీయే: 452, ఇండ్ కూటమి: 300

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ప్రతిష్టాత్మకంగాజరిగిన ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. 68 ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్నికలనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో 452 ఓట్లు సాధించారు. ఆయనకు ప్రత్యర్థిగా ఇండియా కూటమి పార్టీల తరపున పోటీచేసిన సుప్రీం మాజీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు లభించాయి. దీనితో 152 ఓట్ల మెజార్టీతో సిపి రాధాకృష్ణన్ ఎన్నికయినట్లు ప్రకటించారు.మొత్తం 781 ఓట్లలో 767 ఓట్లు పోల్ అయితే 15 ఓట్లుచెల్లనివిగా ప్రకటించారు.14 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. చెల్లుబాటయిన ఓట్లలోనే 452 ఓట్లు రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వచ్చాయి. ప్రత్యర్థి జస్టిస్ రెడ్డికి 300 ఓట్లు >>5



ఓటు వేస్తున్న ప్రధాని మోడీ

ఓటు వేస్తున్న సోనియా గాంధీ

గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రద్దు

'సుప్రీం' మార్గదర్శకాల మేరకు

మెయిన్స్ జవాబు పత్రాలకు మళ్లీ మూల్యాంకనం

8 నెలల్లో ప్రక్రియ పూర్తవ్వాలి

టిజిపిఎస్సీని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 09: గ్రూప్-1 నియామకాలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఫలితాల అనంతరం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) విడుదల చేసిన జనరల్ ర్యాకింగ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. మెయిన్స్ జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు మళ్లీ మూల్యాంకనం చేయాలని టిజిపిఎస్‌సిని ఆదేశించింది. పునఃమూల్యాంకనం సాధ్యంకాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని స్పష్టం చేస్తూ తీర్పును వెలువరించింది. గ్రూప్-1 >>5

మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వండి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం రేవంత్ వినతి

యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యాసంస్థల అభివృద్ధికి రూ. 30 వేల కోట్ల వ్యయం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు9: తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సిఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సిఎం వివరించారు.అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు,స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ఇండియా >>5

మంగళవారం హిమాచల్ ప్రదేశ్‌లో వరద పరిస్థితిని ఏరియల్ సర్వేద్వారా పరిశీలించిన ప్రధాని మోడీ

వరద పీడిత హిమాచల్‌కు రూ. 1500 కోట్లు

-ప్రధాని మోడీ

సిమ్లా, సెప్టెంబరు 9: భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అయిన హిమాచల్‌ప్రదేశ్‌కు తక్షణ సాయం కిందప్రధానిమోడీ రూ.1500 కోట్లుప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షలచొప్పున, గాయపడిన వారికి 50 వేల వంతున పరిహారం ప్రకటించారు. ఏరియల్‌సర్వే అనంతరం ప్రధాని మోడీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్‌శుక్లా తదితరులతో సమీక్ష నిర్వహించారు. నష్టాన్ని అంచనావేసారు. వరద బాధితులు కొందరినిపరామర్శించారు. ప్రస్తుత విపత్కరపరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటి ఉంటామని వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్నివిధాలా సాయం చేస్తామని హామీఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నం అయిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైనయం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధానిమోడీ ప్రశంసించారు. వరద నష్టాలను అంచనావేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లోపరనయటించాయి. ఈ క్రమంలో కేంద్ర నివేదికలతోరాష్ట్ర ప్రభుత్వం అందించిన విజ్ఞప్తుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు.

కెటిఆర్, అరవింద్, బిఎల్ఎన్ రెడ్డి సహా

ఐదుగురిపై ప్రాసిక్యూషన్!

కెటిఆర్



అరవింద్ కుమార్

బిఎల్ఎన్ రెడ్డి

సర్కార్ అనుమతి కోరిన ఎసిబి

ఫార్ములా కార్ రేసు కేసులో కీలక పరిణామం

బ్రిటన్‌లోని ప్రైవేటు సంస్థకు అడ్డగోలుగా రూ. 55 కోట్ల చెల్లింపులు నేరమేనన్న ఎసిబి

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పది నెలలుగా సాగుతున్న ఈ కేసు విచారణలో నిందితులుగా వున్న మాజీ మంత్రి కెటిఆర్, నాటి హెచ్ఎండిఎ అధిపతి అర్వింద్ కుమార్, హెచ్ఎండి ఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిలతో పాటు ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వాహక సంస్థ ఎఫ్ఈ ఓ. ఆ సంస్థ సిఇలను ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతి ఇవ్వాని ఈ కేసును విచారిస్తున్న ఎసిబి మంగళవారం నాడు సర్కారుకు లేఖ రాసింది. ఈ లేఖను ఎసిబి డిజి విజయ్ కుమార్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు అందించారు.రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో మరోసారి కదలిక వచ్చింది. గత ఏడాది డిసెంబర్ 19వ తేదీన ఎసిబి అధి కారులు ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి కెటిఆర్‌తో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండిఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డితో పాటు ఈ కార్ రేస్ నిర్వాహక సంస్థ ఎఫ్ఇఒ. ఆ సంస్థ సిఇలపై అవినీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్‌రేసుకు సంబంధించి నగరంలోని హిమాయత్‌నగర్‌లోగల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకునుంచి బ్రిటన్ >>5

నిర్లక్ష్యానికి 3 నిండు ప్రాణాలు బలి

సంపులో నీరు తోడేందుకు దిగిన కార్మికులు

శ్వాస ఆడక ముగ్గురి మృతి

ఒకరి పరిస్థితి విషమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం 6లో

పోలీసు నియామక మండలికి హైకోర్టు మొట్టికాయ 6లో

లై డిటెక్టర్ పరీక్షను

ఎదుర్కొందాం

సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

హరీష్‌తో కలిసి కీలక అంశాలపై చర్చలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు9: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి సంబంధించిన నందినగర్‌లోని నివాసానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం వెళ్లారు. ఈ క్రమంలో కేటీఆర్‌తో హరీష్‌రావు పలు కీలక అంశాలపై చర్చించారు. ఏసీబీ కేసు ఇష్యూపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఫార్ములా ఈకారు రేసు కేసులో మాజీ మంత్రి కెటిఆర్, ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్, ఇతర అధికారులు బీఎల్ఎన్ రెడ్డి, కిషన్ రావు, ఎఫ్ఈవోలను ప్రాసిక్యూట్ చేసేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. అయితే, ఈవిషయంపై కెటిఆర్ స్పందించారు. మళ్లీ చెబుతున్నా ఫార్ములా ఈ కేసులో ఏమీ లేదని... అదో లొట్ట పీసు కేసు అంటూ విమర్శించారు. తాను ఇక్కడే ఉంటానని, ఎవరైనా వచ్చి లై డిటెక్టర్ పరీక్ష చేసుకోవచ్చని సవాల్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశానని ఉద్ఘాటించారు.

రూ.46 కోట్లు గత కెసిఆర్ ప్రభుత్వంలో ఇవ్వమని తానే ఆదేశాలు ఇచ్చానని గుర్తుచేశారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసు నిర్వాహకులకు రూ.46 కోట్లు చేరాయని తెలిపారు. రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని స్పష్టంచేశారు. ప్రతి రూపాయికి లెక్క ఉంటే... అవినీతి ఎక్కడ?, అవినీతి నిరోధకం ఎక్కడ?అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జ్ షీట్లు వేసినా ఏమీ చేయలేరని చెప్పుకొచ్చారు. తాము మాత్రం కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలపై పోరాడతా మని ఉద్ఘాటించారు. సిఎం >>5

27 డిసెంబరుకు ఎస్ఎల్‌బిసి పూర్తి

ఉమ్మడి నల్లగొండ జిల్లా సస్యశ్యామలానికి ప్రణాళికలు

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి రూట్ మ్యాప్

హైదరాబాద్,సెప్టెంబరు 9,ప్రభాతవార్త: ఎస్ఎల్‌బిసి 2027 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేసి 4లక్షల ఎకరాలకు సాగునీరు సమృద్ధిగా అందించడంతో పాటు త్రాగునీరుఅందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం జలసౌధలో నల్లగొండ, భువనగిరి లోకసభ నియోజకవర్గాలలో ప్రాజెక్టుల పురోగతిపై ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ అంశంపై నీటిపారుదల శాఖా ఇంజినీర్లు రూపొందించిన నివేదికను ఈ నెల 15న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి మంత్రివర్గ ఆమోదంతో పనులు మొదలు పెడతామని ఆయన స్పష్టం చేశారు.ఆందుకు సంబంధించిన టన్నెల్1,పెండ్లిపాకల రిజర్వాయర్,టన్నెల్2 ను పూర్తి చేసుకుని 25 కిలో మీటర్ల మెయిన్ కెనాల్ ద్వారా హైలెవల్ కేనాల్ లో కలిపి సాగునీటిని అందిస్తామన్నారు.

అందుకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.యస్.ఎల్.బి.సి పూర్తి అయితే హైలెవల్ కేనాల్ ద్వారా రెండులక్షలు,ఉదయసముద్రం ద్వారా లక్ష ఎకరాలకు, లో లెవల్ కేనాల్ ద్వారా 80 వేల ఏకరాలకు సాగు నీరు మారుమూల గ్రామాలకు సురక్షిత త్రాగునీరు అందిస్తామని పునరుద్ఘాటించారు.అదే విదంగా డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం ద్వారా 8 రిజర్వాయర్ల నుండి 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పనులు సాగుతున్నాయన్నారు. సింగరాజ్ పల్లి రిజర్వాయర్ ద్వారా 13వేల ఎకరాలకు,ఎర్రబెల్లిగోకారం ద్వారా ఆరువేల ఎకరాలకు,ఇర్విన్ ద్వారా 10 వేల ఏకరాలకు,గొట్టెముక్కాల ద్వారా 28వేల ఏకరాలకు,చింతపల్లి ద్వారా 15 వేల ఎకరాలకు,కృష్ణరాంపల్లి ద్వారా లక్ష ఏకరాలకు,శివన్నగూడెం ద్వారా లక్షాయాభైవేల ఎకరాలకు అందించేందుకు గాను పనులు వేగవంతం చేస్తున్నామని ఆయన చెప్పారు.

మంగళవారం జలసౌధలో నల్లగొండ, భువనగిరి లోకసభ నియోజకవర్గాలలో ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్

వార్త

రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకీ, రాజకీయులకీ వదిలివేయడం ప్రమాదకరం.

-ఛార్లెస్ డీగాల్

ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కథనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పద్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవై ఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూట ఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్ఫైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్న హస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధిస్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపార పరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.

అరిస్టాటిల్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.

డావిన్సి

ప్రజావాక్కు

ఓట్లు మాయం

మనదేశంలో ఘరానా మోసగాళ్లకుఅధికారపార్టీ అండదండలు, ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఆ ధైర్యంతోనే వాళ్లు బ్యాంకులకు కోట్ల రూపాయలకు టోపీపెట్టి విదేశాల్లో హాయిగా కాలంగడుపుతున్నారు. ఇక అధికార పార్టీలో ఉంటే చాలు వారు ఎన్ని తప్పులు చేసినా అవి బయటపడకుండా చూస్తారు. చట్టం శిక్షించకుండా కాపాడతారు. అలాగే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిఓట్ల మయంతో ప్రజాతీర్పుని తారుమారు చేస్తున్న వారినీ కాపాడతారు. వారి బండారం బయటపెట్టాలని రాహుల్‌గాంధీ, విపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరులా అవుతాయి.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

పరోక్ష పన్నుల నుండి కాస్త ఉపశమనం

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానంలో సరళీకరణ, పన్నుల్లో కోతల ద్వారా ప్రజలకుఉపశమనం కలుగజేసింది. కొద్దిరోజుల్లో రానున్న ఈ మార్పులు దేశ ఆర్థికానికి, ప్రజల జేబులకు కొంత మేలు చేయగలవు. అది ఏస్థాయిలోనన్నది ఇప్పుడే చెప్పలేం కానీ మంచి మాత్రం జరుగుతుంది. నిత్యావసరాల్లో చాలా వాటిపై పన్ను 18 శాతం నుండి ఐదు శాతానికి తగ్గడం సామాన్యులకు ఊరట. కొన్ని ప్రాణరక్షక మందులు, ఆహార పదార్థాలు, ఆరోగ్య బీమాపాలసీలపై పన్నులు పూర్తిగా ఎత్తివేయడం అభినందనీయం. ఒకే దేశం ఒకే పన్ను స్ఫూర్తికి దగ్గరగా ఉండే విషయం. ఈ మార్పుల వల్ల రాగల లాభం, అంతిమ వినియోగదారుని వరకూ బదిలీ కావాలి. అప్పుడే వస్తుసేవల వినిమయం పెరిగి ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుంది

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

మానవ వనరుల వినియోగం అవసరం

గత ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులిమీద పుట్రాలాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి. ప్రజాస్వామిక రాజకీయాలు చేస్తున్న నేపాల్ ప్రస్తుతం నిలకడ లేమితో బాధపడుతుంది.

- భారత అవినాష్, జనగామ

ఎన్నికల వాయిదా?

తెలంగాణ ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించడానికి హైకోర్టు వద్ద మరింత సమయం కోరిన వార్త ప్రస్తుత పరిస్థితుల్లో చర్చనీయాంశమైంది. స్థానికసంస్థలు ప్రజాస్వామ్యానికి పునాదిలాంటివి. గ్రామాలు, మండలాలు, మునిసిపాలిటీ స్థాయిలో ప్రజలకు ప్రాతినిధ్యం లభించడం, స్థానిక సమస్యలు పరిష్కారం కావడం, అభివృద్ధి పథకాలుఅమలవడం ఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే సాధ్యమవుతాయి. ఎన్నికలు సమయానికి జరగకపోవడం వలన పలు సమస్యలు తలెత్తుతాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో బాధ్యతారాహిత్యంపెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుకావు. ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించవు. ప్రభుత్వం ఓటరు జాబితాల సవరణలు, రిజర్వేషన్ ప్రక్రియలు, సాంకేతిక అంశాలు కారణంగా సమయం కావాలని వాదిస్తోంది. పదే పదే ఎన్నికలు వాయిదా పడితే ప్రజాస్వామ్యంపై నమ్మకం తగ్గిపోవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

సైనికుల సంక్షేమం పట్టని హోంశాఖ

దేశ రక్షణలో భాగంగా సేవలందించి పదవీ విరమణ పొందిన త్రివిధ దళాల మాజీ సైనికుల సంక్షేమం రాష్ట్రాలలో హోంశాఖ పరిధిలోకి వస్తుంది. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో 21 నెలలు గడుస్తున్నా స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రే హోం మంత్రిగా బాధ్యతలు చూస్తున్నా ఏ ఒక్కరోజు కూడా బాధ్యతగా హోంమంత్రి హోదాలో రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం పై సమీక్ష నిర్వహించ లేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటేముందే జాతీయ జెండా చేత పట్టుకొని సెక్రటేరియట్‌ముందు ర్యాలీతీసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మాజీ సైనికుల సంక్షేమంపట్ల చిత్తశుద్ధి లేదనేది వాస్తవం.

- బందెల సురేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా

మనలో మంచి చెడులు ఫిల్టరవ్వాలి

భగవంతుడు మనసుకు, ఆలోచనకు ఒక రూపం ఇవ్వలేదు. విస్తృతి కూడా చెప్పలేదు. అవి ఎంతేసి ఉంటాయో ఎవరికీ తెలియక, పరిధిని మించి ఉపయోగిస్తూఉంటారు. అయినా మనం, మనసు ముక్కలై పోయింది, తల పగిలి పోతోంది అంటూ ఆర్భాటాలు చేస్తూ ఉంటాం. అవసరాన్ని మించి ఏపని చేసినా భారమే. అందుకే, మనం, మన కుటుంబం అంటూ ఒక పరిధి ఏర్పరచుకొని, అంతవరకే ఆలోచిస్తే ఉభయత్రా మంచిది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

సంఘటితమైతేనే పరస్పర ప్రయోజనం

ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రెసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫొటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా స్వప్రయోజనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది.

రావులపాటి సీతారాం రావు

అమెరికా సార్వభౌమాధికారాన్ని నిలుపుకోవటానికి ట్రంప్ వేసిన సుంకాల 'హెచ్చింపు' పథకం పారలేదు. దాదాపు 30 దేశాల మీద టారిఫ్ అస్త్రాన్ని ఉపయోగించి, ఆర్థికంగా ఆ దేశాల పునాదులు కదిలించి విశ్వఛత్రాధిపత్యం అటు అంతర్జాతీయ రాజకీయ రంగంలోనూ, ఇటు ఆర్థిక వ్యవస్థ మీదనూ, సాధించుకోవాలని రెండవసారి అమెరికా అధ్యక్షుడుగా గద్దెనెక్కిన డొనాల్డ్ ట్రంప్ పన్నిన పన్నాగం బెడిసికొట్టింది. ట్రంప్ రాజకీయంగా వాతావరణాన్ని వెల్లావెదురు చేసి, రష్యా, చైనా లాంటి దేశాలను కూడా పావులుగా వాడాలనుకున్నారు. సాధారణంగా రాజకీయ నాయకులకు తమ దేశాన్ని 'సూపర్‌పవర్'గా భావించే అహంభావం కొన్నిసార్లు కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోతున్న సందర్భంలో భారత్ చారిత్రికంగా తన వంతు పాత్రను పోషించక తప్పలేదు. ఆ సందర్భంలో అప్పటి అమెరికన్ అధ్యక్షుడు భారత్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేసి అహంభావంతో ప్రవర్తించటం వల్ల ప్రపంచ దేశాల మధ్య పలచనైయ్యారు. ఇందిరా గాంధీసునిశిత రాజకీయ పరిపక్వతకు చాలా దేశాలు జేజేలు పలకక తప్పలేదు. బుద్ధుడు, గాంధీ పుట్టిన దేశంలోంచి వచ్చిన ఇందిరాగాంధీ మానవీయ కోణంలో సహాయసహకారాలు బంగ్లాదేశ్‌కు అందించి, యుద్ధంలో పరిపూర్ణ విజయాన్ని సాధించినా, విలువలకే కట్టుబడి పాకిస్థాన్ ఓటమిని కించపర్చలేదు. దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పాటుపడాల్సిన అమెరికా దేశం, అటు వియత్నాంలోనూ, ఇటు అరబ్బు దేశాలపైనా నియంతృత్వ ధోరణిని ప్రదర్శించటం చరిత్రలో నమోదు అయింది. బిన్‌లాడెన్, ఆల్‌ఖయిదా సృష్టికర్తగా మారిన అమెరికా భస్మాసురహస్తం కథలో మాదిరి, తానే ఎదురుదెబ్బలు తినాల్సిన పరిస్థితిని కేవలం ఆధిపత్య అహంకారంతో కొనితెచ్చుకుంది. అమెరికాలోని ప్రజలు నిజానికి నికార్సయిన ప్రజాస్వామ్యవాదులు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి విలువనిచ్చే పౌరులు తరతమ భేదం లేకుండా అన్ని దేశాల వారిని అక్కున చేర్చుకొనే సంస్కారవంతులు! కానీ అధ్యక్ష పదవిని చేపట్టిన కొందరు రాజకీయ నాయకులు ఆ దేశం అసలు సిసలైన విలువలకు తిలోదకాలు ఇచ్చి రాజకీయం చేయడానికి పూనుకోవటం వల్ల, ప్రస్తుత పరిస్థితి అమెరికాకు ఏర్పడింది. డొనాల్డ్ ట్రంప్ నిజాయితీగా ఉక్రెయిన్ పరిస్థితిని చాకచక్యంగా చక్కదిద్దవచ్చు. కానీ చమురు రాజకీయాలను తెరమీదికి తెచ్చి ఉక్రెయిన్‌నూ, జెలెన్స్కిని కార్నర్ చేయడంతో రష్యా తెలివిగా పరిస్థితులను తమకు అనుకూలంగా త్రిప్పుకుంది. ఇజ్రాయిల్ విషయంలోనూ, ఎవరికీ అర్థంకాని, రాజకీయాన్ని ట్రంప్ ప్రదర్శించబోయి ఆ సందర్భంగానూ దెబ్బతిని ప్రాధాన్యతను కోల్పోయారు. బిజినెస్ మాన్, రాజకీయ విజ్ఞతను ప్రదర్శించటం సాధ్యం కాదని ట్రంప్ నిరూపించుకున్నారు. నిలకడలేని మాటలతో పహల్గాం సంఘటనలోనూ మధ్యవర్తిత్వం చేస్తున్నట్లు నటిస్తూ పాకిస్థాన్‌కు సహకారం అందించే విషయంలోనూ తప్పుల మీద

తప్పులు చేశారు. భారత్‌ను దూరం చేసుకున్నారు. తాను అనుకున్నది కాకపోవటంతో భారత్ ప్రధాని మోడీ తాను చెప్పినట్లు వింటారనే అపోహ తొలిగిపోవటంతో ఇరుకున పడి పరువు దక్కించుకోవటానికి అమెరికాలోని ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే నెపంతో, సుంకాల పథకాన్ని తెరమీదకి తెచ్చారు. అంతటితో అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. తమను తాము ఆర్థికంగా, రాజకీయంగా కాపాడుకోవటం కోసం, రష్యా, చైనా, భారత్‌లు ఏకమయ్యే పరిస్థితిని ట్రంపే సృష్టించారని, ఒక విధంగా చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎస్.ఇ.ఓ (షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్) సమ్మిట్ నేపథ్యంలో రష్యా, చైనా, ఇండియా మధ్య అనేక కారణాల వల్ల (ముఖ్యంగా ట్రంప్ అనాలోచితంగా విధిస్తున్న హెచ్చు టారిఫ్‌ల వల్ల) స్నేహబంధం దృఢంగా ఏర్పడుతున్నదన్న సంకేతాలు బలంగా వినపిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని కీలక వ్యాఖ్యాలు ఆ సదస్సు తర్వాత చేయడం గమనార్హం. భారీ సుంకాల విధింపు లాంటి చర్యలు,భారత్ చైనాలపై చేపట్టడం సరియైనది కాదని కచ్చితంగా చెప్పారు. ఆసియాలోని రెండు అతి పెద్ద శక్తులను అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా అమెరికా ఉపయోగించడానికి పూనుకోవటం గర్హనీయమని భావించారు. 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తివంతమైన ఆర్థికవ్యవస్థలు. ఆయా దేశాలకు రాజకీయ వ్యవస్థలూ, చట్టాలూ ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా ఆ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోటానికి ఆ దేశాల నాయకులు ప్రయత్నిస్తారు. అని రష్యా అధినేత పుతిన్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పటం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాల్సిన విషయం. ఆసక్తికరమైన మరో విషయం ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు. ఎస్.సి.ఓ సదస్సు సందర్భంగా పుతిన్ మోడీ రాక కోసం దాదాపు పదినిముషాలు ఆగి, అటు తర్వాత తన కారులో మోడీని సదస్సు జరిగే స్థలానికి తీసుకొని వచ్చారు. నలభైఅయిదు నిముషాలు ఇద్దరూ మాట్లాడుకున్నారని రాజకీయంగా గుసగుసలు వినపడటంతోపాటు ఏం మాట్లాడుకొని ఉండవచ్చు అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ సంభాషణల్లో ట్రంప్ ప్రస్తావన వచ్చిందని పుతిన్ వెల్లడించారు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చలను గురించి మోడీకి తెలియపర్చానన్నారు. ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా ట్రంప్ పన్నులు విధించే విషయంలో కోర్టులు బ్రేకులు వేస్తున్నాయి. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని ట్రంప్ వాదిస్తున్నారు. ఈ విషయంలో కోర్టులలో తేలాల్సి ఉంది. ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రెసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫొటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడ ను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది. •

ప్రగతికి బాటలు వేస్తున్న 'సూపర్ సిక్స్'

వాసంశెట్టి సుభాష్

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు వినగానే ప్రజల్లో ఒక నమ్మకం, భరోసా కలుగుతుంది. సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిన శక్తి ఆయనిది. గత అయిదేళ్ల వైసీపీ ఆర్థిక విధ్వంసంతో కుదేలైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందించిన పరిపాలనదక్షుడు నారా చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకే మాట ఒకే బాటగా కొనసాగుతూ ప్రజలకు మేలు చేసేలా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ సాధించారు. దీపం పథకం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు పొగడకుండా ఉండలేకపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల పెన్షన్ ఇచ్చేందుకు ఏదో ఒక పేద కుటుంబాన్ని ఎంచుకోవడం, ప్రజల నడుమే తిరగడం, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజల్లో మరో ఇరవై ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలనే కోరిక పెరిగిపోయింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ద్వారా నవ్యాంధ్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు కాబోతున్నది. అనంతపురం వేదికగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టం కానుంది. ఈ సభద్వారా కూటమి ప్రభుత్వం తమ 15నెలల పాలనలో సాధించిన విజయాలను ప్రజల ముందుంచనుంది. సాధారణంగా ఎన్నికల ముందు పార్టీలు తమ హామీల గురించి చెప్తాయి. కానీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ పాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పడం అరుదు. అలాంటి అరుదైన అవకాశం ఈ సభ ద్వారా ప్రజలకు దక్కనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంది.

అప్పుల భారం, గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సంక్షేమ పథకాల అమలులో కొన్ని అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న పరిపాలన అనుభవంతో వాటిని అధిగమించగలిగారు. ఆయన మొక్కవోని పట్టుదల అంకిత భావం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే తత్వంవల్లే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయనే చెప్పాలి. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత నిచ్చి సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీసుకు వెళ్లగలిగారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై నమ్మకం పెరిగింది. వైసీపీ పాలనలో అయిదేళ్లలో రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమ పథకాలకు వెచ్చించిందామని గొప్పలు చెప్పుకోవడం మినహా ఆచరణలో శూన్యం. అందుకే ప్రజలు కీలెరిగి వాత పెట్టినట్టుగా 11 సీట్లతో ప్రతిపక్షహోదా కూడా లేకుండా చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాటలు తక్కువ చేతలు ఎక్కువుగా చేసి చూపింది. కేవలం 15నెలల్లో ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి రూ.లక్ష కోట్లకుపైగా వ్యయం చేసిందంటే రాష్ట్ర ప్రగతిపట్ల కూటమి సర్కార్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. సుపరిపాలన పెట్టుబడులకు భరోసా అనే నినాదం ఎన్నో సత్ఫలితాలను సాధించింది. మళ్లీ నవ్యాంధ్రకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందంటే అది చంద్రబాబు నాయుడువల్లే సాధ్యమైంది. అనంతపురం సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు. ఇది రాష్ట్ర పునరుద్ధరణకు అభివృద్ధికి, సుపరిపాలనకు సంకేతంగా నిలవనుంది. సాధారణంగా కూటమి ప్రభుత్వంలోని పార్టీల మధ్య సమన్వయం లోపించవచ్చని చాలామంది భావిస్తారు. కానీ ఈ అనంతపురం సభద్వారా తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏక త్రాటిపై ఉన్నాయని దాటి చెప్పబోతున్నారు. రాష్ట్రాభివృద్ధిపట్ల తన చిత్తశుద్ధి, నిబద్ధతను దాటుకోవడానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి రాష్ట్రప్రజల ప్రశంసలకు ఈ బహిరంగ సభ వేదిక కానుంది. కలిసి వచ్చాం, కలిసి గెలిదాం.. కలిసి పని చేస్తాం. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం అనేరీతిలో ఓ బలమైన సంకేతానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ వేదిక సూచికగా నిలవనుంది. •

(కార్మికశాఖ మంత్రి)

ధైర్యంగా సాగుతూ ..బతికి సాధిద్దాం

రుద్రరాజు శ్రీనివాసరాజు

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్నచిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితులలో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈసృష్టిలోవిచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడటం లేదు. ఓ కష్టం,ఓ నష్టం, ఓ ఆవేదన,ఓ ఆవేశం, ఆక్రోశంఅనిశ్చితి, అభద్రత ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవనయానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్నిఎలా తీసుకోవాలనిపిస్తుంది. చావడానికి ఎంత ధైర్యం కాదు, ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడై పోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు ఆప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరువ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరికొకరు తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం



వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆవ్యవస్థ కనుమరుగయ్యింది. బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండే యువత వాటిమాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్ష లలో ఫెయిల్ అయ్యాం అని, మంచి మార్కులు రాలేదని మంచి ర్యాంక్ రాలేదని, తల్లితండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేక పోయాం అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లితండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు. ఈస్థితికి ఖచ్చితంగాతల్లితండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యా విధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు. ర్యాంకులే పరమావిధిగా కొనసాగుతున్న విద్యా వ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు. తల్లితండ్రు లు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమి పాలైన తట్టుకోలేని మితి మీరిన అభిమాన గుణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి ఋణగ్రస్తతకు గురైనపుడు, అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘతానికి పాల్పడుతున్నారు. మన దేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనకబడి రైతాంగం ఆత్మహత్యలు ఏటేటా ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకుపోతున్న చేదు వాస్తవాన్ని మనం కళ్లారా చూస్తున్నాం. ప్రపంచం అంతటా రోజుకు 3వేలమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. అంటే ప్రతి 40సెకండ్లకు ఒకరిప్రాణాలుపోతున్నాయన్న మాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువమంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మ హత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులో ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఏటా లక్షా 35 వేలమంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారతదేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లునేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. •

గ్రూప్1 కేసులో హైకోర్టు తీర్పు రేవంత్ సర్కార్‌కు గుణపాఠం: కెటిఆర్

హైకోర్టు తీర్పు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు: హరీశ్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు9: గ్రూప్1 కేసులో హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. నిరుద్యోగ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని మండిపడ్డారు. హైకోర్టు తీర్పు ప్రకారం, విద్యార్థులు కోరిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పీళ్లు, మళ్ళీ కోర్టు కేసుల పేరు చెప్పి యువతకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వానికి కెటిఆర్ హితవు పలికారు. నిరుద్యోగ విద్యార్థులు కోరుతున్న తీరుగా సాధ్యమైనంత త్వరగా మళ్లీ తిరిగి పరీక్షను పూర్తిచేయాలని అన్నారు. ఇన్ని రోజుల పాటు గ్రూప్1 అభ్యర్థులు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా వారిపై అణిచివేతకు పాల్పడిన రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలంటూ కెటిఆర్ డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు..పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు పేర్కొన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి.. ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటి..? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ సిఎం నిర్లక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారని మండిపడ్డారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదని విమర్శించారు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు అని సిఎం రేవంత్ రెడ్డి ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు.

విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వండి

>> ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సిఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని... వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలతో సిఎం రేవంత్‌రెడ్డి విందు సమావేశం

ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మకాం వేశారు. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న తెలుగు వ్యక్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్‌రెడ్డికి మద్దతు కూడగట్టేందుకు ఆయన స్వయంగా రంగంలోకిదిగారు. అయితే, తెలుగు ఆత్మ గౌరవం నినాదంతో ఆయన చేసినవిజ్ఞప్తికి తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రధాన పార్టీలనుంచి మద్దతు లభించ లేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు ముందు, మంగళవారం ఉదయం తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో సిఎం రేవంత్ రెడ్డి అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. సోమవారం రాత్రే ఢిల్లీ చేరుకున్న రేవంత్, ఇండియా కూటమిలోలేని పార్టీల ఎంపీలను సంప్రదించి, సుదర్శన్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని కోరినట్లుసమాచారం. గతంలో ఎన్టీఆర్ ఇచ్చిన తెలుగు ఆత్మగౌరవం నినాదాన్ని గుర్తుచేస్తూ, తెలుగు వ్యక్తికి దక్కుతున్న ఉన్నత పదవికి పార్టీలకు అతీతంగా మద్దతివ్వాలని రేవంత్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. అయితే, తెలంగాణలో ప్రధానప్రతిపక్షమైన బిఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగాఉండాలని నిర్ణయించింది.

మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ అయిన సిఎం రేవంత్. చిత్రంలో ఎంపి రేణుకా చౌదరి

ఐదుగురిపై ప్రాసిక్యూషన్!

>> లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 55 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ బదిలీ అంతా అడ్డగోలుగా జరిగిందని ఎసిబి తేల్చింది. 55కోట్ల రూపాయలను విదేశీ కంపెనీకి చెల్లించడంతో పాటు ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడం నేరమని ఎసిబి అభియోగాలు మోపింది. కేవలం మౌఖిక ఆదేశాల ప్రకారం ఆర్‌బిఐ నిబంధనలను పాటించ కుండా నగదును బదిలీ చేశారని, దీనివల్ల ఎనిమిది కోట్ల రూపాయలను నష్ట ప రిహారంగా సర్కారు చెల్లించాల్సి వచ్చిందని ఎసిబి పేర్కొంది. సర్కారీ విభాగాల్లో పది కోట్ల రూపాయలకన్నా ఎక్కువగా నగదు ఏదైనా సంస్థకు చెల్లించాల్సి వచ్చినపుడు మంత్రులతో కూడిన కమిటీ అనుమతి వుండాల్సి వుండగా ఈ విషయాన్ని కెటిఆర్ పట్టించుకోకుండా సొంతంగా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఎసిబి విచారణలో తేలింది. ఇదే కేసులో హెచ్ఎండిఎ నాటి బాస్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, విశ్రాంత ఇఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి రూల్ బుక్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ అభియోగాలపైనే విచారణ చేబట్టిన ఎసిబి ఇందుకు సంబంధించిన ఆధారాలను హెచ్ఎండిఎ సహా ఇతర సర్కారీ విభాగాల నుంచి సేకరించి పక్కాగా నివేదికను రూపొందించింది. కాగా ఈ కేసులో కెటిఆర్‌ను రెండుసార్లు, అర్వింద్ కుమార్‌ను మూడు సార్లు, బిఎల్ఎన్ రెడ్డి మూడుసార్లు ఎసిబి విచారించింది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలాన్ని కూడా ఎసిబి అధికారులు నమోదు చేశారు. ఇదంతా మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఎసిబి విచారణలో తేలింది. ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని. ఈ గోల్‌మాల్‌లో 55 కోట్ల రూపాయల చెల్లింపులు జరగగా మరో 45 కోట్ల రూపాయల చెల్లిం పులు జరగాల్సి వుందని ఎసిబి గుర్తించి దీనిపై సమగ్రనివేదికను సర్కారుకుఅందజేసింది. ఈ కేసులో ఎఫ్ఐఆర్‌లో వున్న ఐదుగురిని ప్రాసిక్యూష న్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎసిబి కోరింది. దీనిపై సర్కారు స్పందన ఎలా వుంటుందనేది చూడాల్సి వుంది. మరోవైపు ఇదే కేసులో ఈడీ కూడా విచారిస్తుండడం తెలిసిందే. ఈడీ కూడా ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని నిర్ధారించడం విదితమే.

నేపాల్‌లో కల్లోలం

>> సారు. ఈక్రమంలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసిన ప్రధాని కెపిఓలి శర్మ ప్రధానికార్యాలయంలో ఉండగానే ఆందోళనకారులు దూసుకురావడంతో ఓలి రాజీనామాచేసారు. అధ్యక్షుడు రామచంద్ర ఫౌడెల్ కూడా ప్రజ్వరిల్లిన హింసకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేసారు. ఆయనతోపాటు మంత్రులు, ఎంపిలు కూడా రాజీనామాలుచేసారు. అధ్యక్షుడు నివాసంతోపాటు మాజీ ప్రధాని పుష్కమాల్ దహల్, మంత్రి పృథ్వీసుబ్బ గురుంగ్, మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ల ఆస్తులను ధ్వంసంచేసారు. ఆర్థికమంత్రి బిష్ణుప్రసాద్ పౌడెల్‌ను వీధుల్లో పరుగులు పెట్టించారు. మాజీ ప్రధాని షేర్ బహాదూర్ దేవుబా, ఆయన సతీమణి ప్రస్తుత విదేశాంగమంత్రి అర్జురాణా దేవుబాలపైనా దాడులుచేసారు.ఈక్రమంలోనే ప్రస్తుత ప్రధాని కెపిశర్మ ఓలి చికిత్స చేయించుకునే నెపంతో దుబాయికి వెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. వెంటనే ఆర్మీచీఫ్ అశోక్‌రాజ్ సిగ్దెల్‌తో చర్చలుజరిపిన తర్వాత రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దీనితో నేపాల్ మొత్తం ఇపుడు ఆర్మీచేతుల్లోకి వెళ్లింది. ప్రధాని తన నివాసంనుంచి సురక్షితంగా దుబాయ్‌కు వెళ్లేందుకుగాను హిమాలయన్ ఎయిర్‌వేస్ విమానం కూడా సిద్ధంచేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అనేకమంది ఎంపిలు, మంత్రులు, ఇతర విఐపిలందరినీ సైనిక బ్యారక్‌లలోకి హెలికాప్టర్లలో తరలించారు. ఇప్పటివరకూ అధికారిక సమాచారంప్రకారం మొత్తం 22 మంది చనిపోగా 300మందికిపైగా గాయపడ్డారు. మాజీ ప్రధాని ఝూలానాథ్ ఖనాల్ నివాసానికి ఆందోళన కారులు నిప్పంటించడంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆందోళన కారులు ఆమెను ఇంట్లో బంధించి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న ఆమెను సాయుధ సిబ్బంది బయటికి తెచ్చి హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారని ఆసుపత్రి వైద్యులుధృవీకరించారు. సోషల్‌మీడియా నిషేధం,అవినీతి, నెపోకిడ్‌కు వ్యతిరేకంగాచేపట్టిన ఆందోళన రానురాను తీవ్రంఅయి బంగ్లాదేశ్, శ్రీలంకలను పోలిన ఆందోళనగా మారిపోయింది. జనరేషన్‌జెడ్ ఆందోళనలు కాస్తా రాజకీయ సంక్షోభంలోకి మారిపోయింది. సునద్ గురుంగ్ ఈ ఆందోళనలకు మూలకారకుడని ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుత నేపాల్ ఉద్యమంలో యువత విద్యార్థులే అత్యధికులు పాల్గొన్నారు. దీనితో ఆందోళనకు ఆగ్రహావేసాలు తోడయి మంత్రులు, ప్రధానులు, దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానులు ఇళ్లు, ఇతర వ్యక్తిగత ఆస్తులుకూడా విధ్వంసానికి గురయ్యాయి. ప్రధాని కెపిశర్మ ఓలి రాజీనామా చేయడంతో ఇపుడు తాత్కాలిక ప్రభుత్వాధినేతను ఎన్నుకోవాల్సి ఉంది. ఓలి దేశం వీడి వెళ్లే ప్రయత్నాల్లో ఉండటంతో తాత్కాలిక ప్రధానిగా ఖాట్మండు మేయర్ బాలేంద్రషా అవుతారని ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే సైనిక పాలనలోకి వెళ్లనున్నట్లయితే ఇక తాత్కాలిక ప్రభుత్వం అవసరం ఉండదని, ముందు ఆందోళనలను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే కీలకమని తేల్చారు. నేపాల్‌లో పెచ్చుమీరిన హింసకారణంగా అక్కడి భారతీయ పౌరులను కేంద్ర విదేశాంగశాఖ అప్రమత్తంచేసింది.

శ్వేతా రెడ్డికి కెటిఆర్, హరీశ్ ఘన నివాళి

నాగర్‌కర్నూల్ జిల్లా ఆవంచలో విగ్రహావిష్కరణ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా.సి.లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట మండలం ఆవంచ గ్రామంలో నిర్వహించిన ఆమె విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరయ్యారు. శ్వేత విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆవంచ గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వందలాదిమంది కార్యకర్తలు, అభిమానులు అశేష జన వాహిని గ్రామస్తుల మధ్య అశ్రునయానాలతో శ్వేతవిగ్రహంవద్ద అందరూ శ్రద్ధాంజలి ఘటించారు.

12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి

మంజూరు చేయండి

కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన సిఎం రేవంత్

పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు9: భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం కూడా తెలంగాణ –ఆంధ్రప్రదేశ్ రాజధానుల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాల్సి ఉందని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు సముద్ర రేవు లేనందున.. బందరు పోర్ట్ వరకు సరకు రవాణాకు వీలుగా గ్రీన్ ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని కోరారు.

దేవుళ్ల వద్ద రాజకీయం చేసిన నాయకులెవరు ఎదగలే

మేడారం జాతర అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క ఫోకస్

150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబరు 9 ప్రభాత వార్త: మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు.దేశం మొత్తం గర్వించేలా మేడారం జాతర అభివృద్ధి పనులపై అధికారులను అనుక్షణం అప్రమత్తం చేస్తున్నారు.వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు.మేడారంలో జరుగునున్న అభివృద్ధిపనులను పరిశీలించడానికి వారంలోగా సీఎం మేడారంలో పర్యటిస్తారని మంత్రి సీతక్క తెలిపారు.

ఈ క్రమంలో మంగళవారం మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకటి.ఎస్.,ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వివిఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు.

అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారులు, అన్ని శాఖల అధికారులతో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

గద్దెల ప్రాంతంలో ఆదివాసి సాంప్రదాయాలకు అనుగుణంగా,పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా అభివృద్ధిపనులు చేయాలని, మేడారం గ్రామస్తులు పూజార్ల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని, రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.

ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

>> వచ్చాయని ఎన్నికల అధికారి పిసి మోడీ తెలిపారు. 152 ఓట్ల మార్జిన్ అంటే ఉపరాష్ట్రపతి ఎన్నికలో అతితక్కువ మెజార్టీ అనే చెప్పాలి. 2022లో జగదీప్ ధనకర్ ప్రత్యర్థి మార్గరెట్ ఆల్వాను భారీమెజార్టీతో ఓడించిగెలిచారు. గడచిన ఆరు ఉరాష్ట్ర పతి ఎన్నికల్లో అన్నింటికంటే ఎక్కువ ఓట్లు సాధించారు. యానకు 528 ఓట్లురాగా ఆల్వాకు కేవలం 182 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కూడా జరిగిందని చెపుతున్నారు.కనీసం 19 మంది ఎంపిలు ఎన్డీయే అభ్యర్థికి ఓటువేసినట్లు ఇండియా కూటమి అనుమానిస్తోంది. కాంగ్రెస్ పార్టీ 315 మంది విపక్ష ఎంపిలు తమకు ఉన్నారని ప్రకటించినా కేవలం 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. చెల్లని 15 ఓట్లు ఇండియాకూటమి ఖాతాలోనే వేస్తున్నారని ఆరోపించింది. ఈ ఎన్నికలో 13 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. బిజుజనతాదళ్ ఏడుగురు, భారత రాష్ట్రసమితినుంచి నలుగురు, శిరోమణి అకాలిదళ్‌నుంచి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపి ఈ ఎన్నికలో పాల్గొనలేదు. ఉదయం పదిగంటలనుచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌కొనసాగితే సాయంత్రం ఆరుగంటలనుంచి ఓట్లలెక్కింపును ప్రారంభించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి మెజార్టీపట్ల అభినందించారు.

రాధాకృష్ణన్‌ప్రస్థానం ఇదీ...!

తమిళనాడులోని తిరుప్పూరులో 1957 అక్టోబరు 20వ తేదీ జన్మించిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘునుంచి తన ప్రజాజీవితం ప్రారంభించారు. 17 ఏళ్లకే ఆయన భారతీయ జన్‌సింఘ్‌లోచేరి తదనంతరం బిజెపిలోకి వచ్చారు. 1980లో పార్టీ ఆవిర్భావంనుంచి కూడా బిజెపికి సైనికుడిలా పనిచేసారు. తమిళనాడు యూనిట్‌లో అనేక కీలక పదవులు పోషించారు. రాష్ట్ర అధ్యక్షుడుగా 2004 నుంచి 2007 వరకూ పనిచేసారు. 93రోజులపాటు 19 వేల క ఇలోమీటర్ల రథయాత్రలో తమిళనాడు ప్రాంతం మొత్తం చుట్టివచ్చారు. నదుల అనుసంధానం, ఉగ్రవాదంపై పోరాటం, సామాజిక సంస్కరణలు, డ్రగ్స్ వ్యతిరేకప్రచారంతో ఈ పాద యాత్రను నిర్వహించారు. ఆ తర్వాత మరో రెండు ప్రత్యేక అంశాలపై రెండు సార్లు పాదయాత్రలునిర్వహించారు. మొదటిసారిగా 1988లో పార్లమెంటులోకి కోయంబత్తూరు స్థానంనుంచి ఎన్నికయ్యారు. తిరిగి 1999లో కూడా ఆస్థానం నిలబెట్టుకున్నారు. అనేక పర్యాయాలు పోటీచేసిన ఆయన 2014లో బిజెపి సొంతంగాపోటీచేసినా కూడా 3.9లక్షల ఓట్లతో గెలిచారు. పార్లమెంటులో ఆయన టెక్స్‌టైల్స్‌పై నియమించిన స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా నియమించారు. పిఎస్‌యులు, ఫైనాన్స్, స్టాక్ ఎక్ఛేంజి కుంభకోణాల కమిటీకిఛైర్మన్‌గా పనిచేసారు. బిబిఎ చదివిన రాధాకృష్ణన్ పారిశ్రామిక వేత్తగా కూడా కొనసాగారు. 1985నుంచి 1988 వరకూ నూలు వడికిన ఫ్యాబ్రిక్‌ను ఆయన బంగ్లాదేశ్‌కు ఎగుమతిచేసారు. యూరోప్, ఆసియా, మధ్యప్రాచ్యదేశాలతో ఎగుమతి సంబంధాలు కూడా పెంచుకున్నారు. కోయిర్ బోర్డుకు 2016 నుంచి 2020వరకూ ఛైర్మన్‌గాపనిచేసారు. కేరళ ఇన్‌ఛార్జిగా 2022లోపనిచేసారు. జార్ఖండ్‌కు గవర్నర్‌గా 2023 ఫిబ్రవరిలో నియమితులు కాగా పార్టీ రాజకీయాలనుంచి రాజ్యాంగ పదవిలోకి మారారు. నాలుగునెలలకాలంలోనేమొత్తం 24 జిల్లాల్లోపర్యటించారు. తెలంగాణకు కూడా ఇన్‌ఛార్జిగవర్నర్‌గా పనిచేసారు. పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా కొనసాగారు. 2024 జులైనుంచి ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు.

గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రద్దు

>> మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పిటిషన్లపై మంగళవారం విచారణ సందర్భంగా.. గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టును హైకోర్టు రద్దు చేసింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మోడరేషన్ విధానంలో పునః మూల్యాంకనం చేయాలని హైకోర్టు నిర్దేశించింది. సంజయ్ సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసు తీర్పును జడ్జి విచారణ సందర్భంగా ప్రస్తావించారు.8 నెలల్లో ప్రక్రియ పూర్తి చేయాలని టిజిపిఎస్‌సికి హైకోర్టు సూచించింది. గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేయగా.. మంగళవారం గ్రూప్-1 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తీర్పు వెలువరించారు. టిజిపిఎస్‌సికి హైకోర్టు రెండు ఆప్షన్లు సూచించింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని.. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని ఆదేశించింది. 8 నెలల్లోగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని తీర్పులో స్పష్టం చేసింది.

పాలమూరు బిడ్డగా 10శాతం పనులు చేయలేవా?

ఆ ప్రాంతం వెనకబాటుకు టిడిపి, కాంగ్రెస్సే కారణం

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు9,ప్రభాతవార్త: "కాళేశ్వరానికి సంబంధించి 85 పిల్లర్లలో రెండు పిల్లర్లు కూలిపోతే.. లక్ష కోట్ల అవినీతి జరిగిందని జాతీయ.. అంతర్జాతీయ స్థాయిలో హంగామా చేస్తున్నారు కదా..పిల్లర్ల మరమ్మతు ఏజెన్సీకి చెప్పినా పనులు పూర్తి చేస్తారు..అయితే కావాలని కేసీఆర్‌పై కేసులు పెట్టాలన్న ఆలోచన ద్వారా రాజకీయ కుయుక్తుతో పైశాచికానందం పొందుతున్నావు కదా.. మరీ 90శాతం పూర్తయిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతలన పనులు ఎందుకు పూర్తి చేయరని, ఇక్కడ ఏ ఆటంకం లేదు కదా..కేవలం 10శాతం పనులు చేయడానికి మనసు ఎందు రావడం లేదు..22నెలలు..సరిపోలేదా" అంటూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వెనకబాటుకు ప్రస్తుత కాంగ్రెస్, గతంలో అధికారంలో ఉన్న టీడీపీలే కారణం అని ఇదే విషయాన్ని గతంలో పార్టీ మారక ముందు రేవంత్‌రెడ్డి కూడా చెప్పాడని గుర్తుచేశారు.

మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంత బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఆరు గ్యారెంటీలు అమలు అయ్యి మా సమస్యలు పూర్తిగా తీరుతాయి.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి అవుతాయని..పాలమూరు బతుకు ముఖచిత్రం మారుతుందని ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14అసెంబ్లీ స్థానాలకు.. 12 స్థానాలలో మీ పార్టీ అభ్యర్థులను గెలిపించి.. అధికారాన్ని కట్టబెడితే జిల్లాకు ఏం చేశాఉ చెప్పాలన్నారు. ఈ 22 నెలల కాలంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను పడావు పెట్టడంలో ఆంతర్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ కోసం మీ మామగారు జైపాల్ రెడ్డి చేసిన పోరాటాలు ఏమిటో..!? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో ఆయనకున్న సంబంధం ఏమిటో ..? ప్రజలకు తెలుసు. అరపైసా పనులు కూడా చేయకుండా ప్రాజెక్టుకు మాత్రం జైపాల్ రెడ్డి పేరు పెట్టారు. మీ మామగారి పేరు పెట్టి కూడా పనులను ఆపేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా పడావు పెట్టి.. ఈ ప్రాంత ప్రజల నోళ్ళల్లో మన్ను కొడుతున్నారు అని కేటీఆర్ ఆరోపించారు.

కేఎల్ఐ, బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులను పూర్తి చేసి ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తే ఆ పేరు కేసీఆర్ కు వస్తుందని భావించి పనులు నిలిపివేశారని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు పరిస్థితి ఏంటి అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును పడావు పెట్టి ఎటువంటి అనుమతులు లేకుండా డీపీఆర్ లేకుండా నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పనులను రూ.4000 కోట్లతో చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు విషయాలు అన్నీ గమనిస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే పోరాటాలు చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ చెప్పారు.

ఎదుర్కొందాం

>> రేవంత్‌రెడ్డి, తాను ఇద్దరం లై డిటెక్టర్ పరీక్ష ఎదుర్కొందామని ఛాలెంజ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని విశ్వసించి నిరుద్యోగులు బీఆర్ఎస్‌ను ఓడించారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే తలరాతలు మారతాయన్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను నిరుద్యోగులు నమ్మారని పేర్కొన్నారు. కాంగ్రెస్ చెప్పిన రెండు లక్షల ఉద్యోగాలు శతాబ్దపు అతిపెద్ద మోసమని విమర్శించారు. గ్రూప్ వన్ పేపర్ లీక్ అయిందని సమాచారం వచ్చిన వెంటనే మాజీ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకుని పరీక్ష రద్దు చేశారని గుర్తుచేశారు. అవకతవకలు జరిగాయని యువత మొత్తుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీలో అమ్ముకున్నట్లే ఇప్పుడు కూడా పోస్టులు అమ్ముకున్నట్లు ఉందని.. అందరినీ కలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. అభ్యర్థులకు అన్యాయం చేయొద్దని, రాజకీయ కోణంలో చూడవద్దని కోరుతున్నామని పేర్కొన్నారు. రీవ్యాల్యుయేషన్‌తో ఫలితం లేదని... గ్రూప్ వన్ పరీక్షను మళ్లీనిర్వహించాలని డిమాండ్ చేశారు. తప్పు ఎక్కడ జరిగిందో నిజం నిగ్గు తేలాలని అన్నారు. జ్యుడీ షియల్ కమిషన్ వేసి విచారణ చేయాలని కోరారు.

నిషేధం ఎత్తివేసినా ఆగని నిరసనలు

నేపాల్ మొత్తం ఉద్రిక్తం.. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు.. నిషేధాజ్ఞలు లెక్కచేయని ఆందోళనకారులు

కఠ్మాండు, సెప్టెంబరు 9: సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్‌లో ఆందోళనలు సద్దుమణగలేదు. ప్రధాని పదవికి కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళ నలకు దిగారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ కఠ్మాండు సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేప ట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. నేపాల్‌లో వరుసగా రెండో రోజూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత ప్రభుత్వం సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినప్పటికీ యువత మంగళవారం నిరసనలు చేపట్టారు. నేపాల్‌రాజధాని కఠ్మాండు లోని కాలంకి, బనేశ్వర్, లలిత్‌పూర్ జిల్లాలోని చపాగౌన్‌టెచోలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సోమవారం నిరసనల తర్వాత కఠ్మాండులో నిరవధిక కర్ఫ్యూవిధించారు. ప్రజలు గుమిగూడ కుండా నిషేధం విధించారు. నిషేధాజ్ఞలు బేఖాతరు చేస్తూ యువత ముఖ్యంగా విద్యా ర్థులు మళ్లీ భద్రతా దళాలతో ఘర్షణకు దిగుతున్నారు. విద్యార్థులను చంపవద్దంటూ నినాదాలు చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి పరులైన నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారు. కాలంకి ప్రాంతంలో టైర్లు తగలబెట్టి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానిని దొంగగాపేర్కొంటూ కెపి శర్మ దేశాన్ని వదిలి పోవాలని డిమాండ్ చేస్తున్నారు. లలిత్‌పూర్‌లో నేపాల్ కమ్యూనికేషన్ల మంత్రి పృథ్వి సుబ్బా గురుంగ్ నివాసంపై రాళ్ల దాడిచేశారు. నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై నిషేధానికి గురుంగే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటిపై దాడి జరిగింది.

మాజీ ప్రధానుల ఇళ్లు ధ్వంసం

లలిత్‌పూర్‌లో ఉన్న మాజీ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండనివాసాన్ని సైతం నిరసన కారులు ధ్వంసంచేశారు. కఠ్మాండులోని బుదా నిల్‌కాంత ప్రాంతంలో ఉన్న మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా నివాసం ఎదుట విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగుతున్న వేళ నేపాల్ వ్యవసాయశాఖమంత్రి రామ్‌నాథ్ అధి కారి తనపదవికి రాజీనామా చేశారు. సోమ వారం నిరసనకారులపట్ల ప్రభుత్వం అనుసరిం చిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయనతెలిపారు. ఇప్పటికే ఘర్ష ణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. భద్రతా బలగాలతో యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్ మాండూ,భక్తాపూర్,లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. కాఠ్‌మాండూలో సైన్యం పహారా కాస్తోంది. అయినప్పటికీ నిరసనకారులు ఏమాత్రం తగ్గడంలేదు.

సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడంపై నేపాల్‌లో సోమవారం యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేపాలీ యువత కఠ్ మాండులో నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు పార్లమెంటు ఆవరణలోకి చొచ్చుకెళ్లడంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా 300 మందికి పైగా గాయపడ్డారు. మరోవైపు, ఆందోళ నల్లో పలువురు మరణించడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సామాజిక మాధ్య మాలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటిం చింది. ఆందోళనల్లో మరణించిన వారికి పరిహారం చెల్లిస్తామని నేపాల్ ప్రధాని కెపి శర్మ వెల్లడించారు. గాయపడిన వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.

మంగళవారం జరిగిన ధర్నాలో నినాదాలు చేస్తున్న వైశ్య వికాస వేదిక నేతలు

స్థానిక సంస్థల్లో వైశ్యుల రాజకీయ వాటా తేల్చాలి

వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా

హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల రాజకీయ వాటా తేల్చాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధనకై వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో సాధన దీక్ష చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి సత్య నారాయణగుప్తా మాట్లాడుతూ వైశ్యులు పేరుకే అగ్రవర్ణాలుగా కీర్తించ బడుతున్నారు కానీ రాజకీయంగా అస్పృశ్యులుగా మిగిలిపోతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. కార్పోరేట్‌లు, మార్వాడి వ్యాపారాల వల్ల పేద వైశ్యుల వ్యాపారాలు నిర్వీర్యం అవుతున్నాయని, వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన సర్వేలో వైశ్యుల జనాభా శాతాన్ని అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు వైశ్యుల జనాభా దామాషా ప్రకారం 500 సర్పంచులు, 250 ఎంపీటీసీ, 30 ఎంపీపీ, 30 జెడ్‌పీటీసీ, 200 కౌన్సిలర్లు, 40 కార్పోరేటర్‌లు, ఒక జడ్‌పీ ఛైర్మన్, ఒక మేయర్, 15 మున్సిపల్ ఛైర్మన్ స్థానాలకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య కార్పోరే షన్‌కు వంద కోట్ల రూపాయల నిధులను కేటాయించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో వైశ్యులకు జనాభా ప్రకారం వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, ముక్కా సాంబశివ రావు, వైశ్య వికాస వేదిక ట్రస్ట్ సభ్యులు నంగునూరు రమేష్, రామ్‌నరేష్, కాచం ఏక్‌సాయి, కొత్త రవి, కొడుమూరు దయాకర్, శేఖర్, గిరీష్, బొక్క ఈశ్వరయ్య,సంఘంనాయకులు శ్యాం, పూర్ణచందర్, పశుపతిగుప్తా, ప్రభు గుప్తా, రంగా రవీందర్‌గుప్తా, నేలాంటి మధు మరియు వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన వైశ్య నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా రైతులు

పలు పంటలపై మహిళా రైతులకు శిక్షణ

తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తల సూచనలు

అత్తాపూర్ సెప్టెంబరు9,ప్రభాతవార్త : కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి,మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ సంయుక్త భాగస్వామ్యంలో హన్మకొండ జిల్లా కామ భీమదేవరపల్లి మండలంకు చెందిన ముల్కనూరు ముత్తారం, గట్ల నర్సింగాపురం కొత్తపల్లి, భీమదేవరపల్లి గ్రామాలకు చెందిన 55 మంది మహిళా రైతులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రాజేంద్రనగర్‌లోని ఉద్యాన కళాశాల నందు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెలు మేకలు పెంపకం గురించి నిపుణులతో శిక్షణఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత కుమారి, జోనల్ రిసర్చ్ హెడ్, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ వెంకట రమేష్ మరియు ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సుంకరి నరేష్

తప్పుడు ఆరోపణలు చేస్తున్న హైడ్రా కమిషనర్: సుంకరి

హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 9 ప్రభాతవార్త: హైడ్రా కమిషనర్ రంగనాథ్ చట్టవ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో మీడియాను తప్పుతోవ పట్టిస్తూ చట్ట వ్యతిరేకంగా తనపై ఆరోపణలు చేస్తున్నారని హైకోర్టు న్యాయవాది సుంకరి నరేష్ ఆరోపించారు. వర్టెక్స్ హోమ్స్ అధినేత రియల్టర్ వర్మతో హైడ్రా కమిషనర్ కుమ్మక్కై తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆయన చెప్పారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఫేక్ సర్టిఫికెట్లు పెట్టానని, బార్ కౌన్సిల్ తనని సస్పెండ్ చేసిందని ఆయన వ్యక్తులతో ప్రకటనలు ఇప్పించారన్నారు. తుక్కుగూడలో తన క్లయింట్ హనుమాన్ సినిమా నిర్మాత చైతన్యరెడ్డికి చెందిన 7ఎకరాల 10గుంటల స్థలంలో కొంత భాగాన్ని వర్మ ఆక్రమించి రోడ్డు వేయడం జరిగిందని, ఈ విషయం ప్రభుత్వ కావడం తో దీన్ని జీర్ణించుకోలేని వర్మ ల్యాండ్ సెటిల్‌మెంట్ కోసం తాను చైతన్య రెడ్డిని 50లక్షలు డిమాండ్ చేశానని కమిషనర్ ఎసిపితో ఫిర్యాదు చేయించి నట్లు ఆయన ఆరోపించారు. చైతన్యరెడ్డి అజ్ఞాతంలో ఉన్నారని, ఆమె బయటకు వస్తే నిజాలు బయటపడతాయని, రంగనాథ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని నరేష్ చెప్పారు.

లోపభూయిష్టంగా లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలు,శిక్షణ

తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్స్ సంక్షేమ సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: లైసెన్స్ సర్వేయర్స్ నిర్వహించిన శిక్షణ, పరీక్షలు పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నగరా రమేశ్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్స్ శిక్షణ, పరీక్షల కోసం నోటిఫికేషన్ విడుదల చేసి తమ వద్ద రూ 10వేల వరకు ఫీజులు రూపంలో తీసుకున్నారని, స్టెల్ 1లో 7వేలు, స్టెల్ 2లో 3034 మందిని ఎంపిక చేశారన్నారు. తెలంగాణ అకాడమి ఆఫ్ ల్యాండ్ ఇన్ఫార్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు, ఉపకరణాలతో శిక్షణ ఇవ్వాల్సి ఉండగా, కనీస వసతులు, ట్రైనర్లు, ఫీల్డ్ ప్రాక్టికల్ లేకుండానే నిర్వహించారని దీంతో సొంత మెటీరియల్ తెచ్చుకొని చదువుకోవాల్సి వచ్చిందన్నారు. దీంతో ఉత్తీర్ణత శాతం 30 కంటేతక్కువగా వచ్చిందని, ఈ అంశంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 9,ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారంనిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 311దరఖాస్తులు అందాయి.వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖకు 76దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు 50దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం 85దరఖాస్తులు,ప్రవాసీ ప్రజావాణికి 3దరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 97దరఖాస్తులందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ సందర్భంగా సిఎం ప్రజావాణి ఇంచార్జి,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లు దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలను విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు,మరియు ఆశ్రమపాఠశాలల్లో పనిచేస్తున్న 3070మంది డైలీవేజెస్ ,కాంటినిజెంట్ ,పార్ట్‌టైమ్,తదితర పేర్లతో గత 35సంవత్సరాలుగా పనిచేస్తున్న వారందరిని పర్మినెంట్ చేయాలని కోరుతూ కార్మికులు వినతి పత్రం సమర్పించారు.

జర్మన్, జపనీస్ భాషలు నేర్పించేందుకు ఇఫ్లూతో ఎంఒయు

మంత్రి దామోదర సమక్షంలో ఒప్పందం చేసుకున్న ఆరోగ్యశాఖ

హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 9: రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషలు నేర్పించేందుకు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ(ఇఫ్లూ)తో వైద్య, ఆరోగ్య శాఖ అవవగాహన ఒప్పందం చేసుకుంది. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సమక్షంలో ఇఫ్లూతో ఆరోగ్యశాఖ ఎంవోయు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ నర్సింగ్ అనేది ప్రజల ప్రాణాలు కాపాడే పవిత్రమైన వృత్తి అన్నారు. ఇది ఇతరుల పట్ల దయ, ప్రేమ చూపించగలిగే వారు మాత్రమే చేయగల పని అన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులే పేషెంట్లకు దూరంగా ఉన్నారని నర్సులే వారికి కుటుంబ సభ్యులై సేవలందించారని, వారి ప్రాణాలను పణంగా పెట్టి, పేషెంట్ల ప్రాణాలను కాపాడారని తెలిపారు. అలాంటి పవిత్ర వృత్తిలోకి వెళ్లేందుకు సిద్ధమైతున్న నర్సింగ్ స్టూడెంట్స్ అందరికీ అభినందనలు తెలిపారు మంత్రి, నర్సులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాకు కల్పించే విషయంలో తమ ప్రభుత్వం నిబద్ధతో ముందుకెళ్తుందని, గతేడాది సుమారు 7వేల నర్సింగ్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది మరో 2322 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోం దన్నారు. ఇదేకాకుండా దేశ, విదేశాల్లో నర్సులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జర్మన్,జపాన్ దేశాల్లో నర్సులకు చాలా డిమాండ్ ఉందని, మన నర్సుల్లో మంచి స్కిల్ ఉన్నప్పటికీ జర్మన్, జపాన్ లాంగ్వేజెస్ రాకపోవడం వల్ల ఆయా దేశాల్లో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని మంత్రి చెప్పారు. జర్మన్, జపాన్ వంటి విదేశీ భాషలు నేర్పించి వారికి అక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పిం చడానికి మంగళవారం ఇఫ్లూ యూనివర్సిటీతో ఒప్పందంచేసుకున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. నర్సింగ్ స్టూడెంట్స్‌కు వర్చువల్‌గా, నేరుగా రెండేళ్లపాటు విదేశీ భాషల్లో ఇఫ్లూ ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేస్తుం దన్నారు. ఆయా దేశాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఈ ట్రైనింగ్ వారికి తోడ్పడుతుందని మంత్రి తెలిపారు. మన నర్సులు విదేశాల్లో మంచి ప్యాకేజీతో ఉద్యోగాలుచేస్తే, వారి కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా నిలదొక్కుకుంటాయన్నారు.

నిర్లక్ష్యానికి 3 నిండు ప్రాణాలు బలి

సంపులో నీరుతోడేందుకు దిగిన కార్మికులు

శ్వాస ఆడక ముగ్గురి మృతి

ఒకరి పరిస్థితి విషమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం

చర్ల,సెప్టెంబరు 9, ప్రభాతవార్త: మిషన్ భగీరథ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఉంజుపల్లి గ్రామంలో పెను విషాదం జరిగింది. పూసుగుప్ప పంచాయతీ పరిధిలోని ఉంజుపల్లి వద్దిపేట పూసుగుప్ప గిరిజన గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేం దుకు మిషన్ భగీరథ పథకం (గ్రిడ్) ఆధ్వర్యంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో సంపు పంపు హౌస్ నిర్మాణ పనులకు చేపట్టి పూర్తికావచ్చాయి. ఈ క్రమంలో సంపులో ఉన్న నీటిని తోడేందుకు మోటర్ అమర్చేందుకు అక్కడ పనిచేస్తున్న కార్మికుడు అందులోకి దిగారు. అకస్మాత్తుగా శ్వాస కోస సంభందిత ఇబ్బందులు తలెత్తడంతో కార్మికుడు ఇబ్బంది పడి కేకలు వేయడంతో అతన్ని రక్షించేదుకు మరో కార్మికుడు దిగాడు. ఇలా ఒకరి తర్వాత మరొఇద్దరు వారిని రక్షించేందుకు అపక్రమించి నలుగురు ఊపిరి ఆడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారిని రక్షించేందుకు గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టిన తోటి కార్మికుల ప్రయత్నాలు విఫలం అయ్యాయి. సహాయక చర్యల కోసం పోలీస్ వైద్యశాల టోల్ ఫ్రీ నెంబర్లకు ప్రయత్నించారు. అంతలో గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఉంజుపల్లి బయలుదేరి రక్షణ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సిఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్.ఐలు నర్సిరెడ్డి కేశవ్ తమ సిబ్బందితో సంపులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు శ్రమించారు. సిఐ రాజువర్మ మరో కానిస్టేబుల్ మిగిలిన కార్మికుల సహాయంతో సంపులోకి దిగి ఒక్కొక్కరిని బయటకు తీసి అంబులెన్స్ సహాయంతో హుటాహుటిన చర్ల సిహెచ్ సీ కి తరలించి ప్రాథమిక వైద్య చికిత్సలు అందించిన ఫలితం దక్కలేదు. అప్పటికే కాక మహేస్ (ఉంజుపల్లి) నీలం తులసిరామ్(లింగాపురం) ఇద్దరు కార్మికులు మృతిచెందరు. మరో ఇద్దరు కార్మికులు అనసూరి అప్పలరాజు తడిగడ పల ఇస్సాకుల పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. వారిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం వైద్య శాలకు తరలించే క్రమంలో ఇస్సాన్ అనే కార్మికుడు మృతిచెందడం విశేషం. ఆనసూరి అప్పలరాజును భద్రాచలం తరలించారు. ఈ ఘటన పై నలినీ ప్రభాతవార్త వివరణ కోరగాసంపులోని నీటిని తోడేందుకు అనేక మార్గాలు ఉన్న ఈ విధంగా వ్యవహరించడం వలనే ప్రమాదం జరిగిందన్నారు. రూ.20లక్షల నష్టపరిహారం ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బాధితకుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేసారు.

ఎల్‌ఆర్‌ఎస్‌కు రూ.5లక్షలు డిమాండ్

రూ.4.లక్షలు తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ నార్సింగి టిపిఒ మణిహారిక

పట్టుబడ్డ నార్సింగి టిపిఓ మణిహారిక. వివరాలు వెల్లడిస్తున్న ఎసిబి డిఎస్‌పి గంగసాని శ్రీధర్, బాధితుడు వినోద్

నార్సింగి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని నార్సింగి మున్సిపల్ టిపిఓ మణిహారిక రూ.4.లక్షలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడింది. హైదరాబాద్ సిటీ అవినీతి నిరోధక శాఖ డిఎస్‌పి గంగసాని శ్రీధర్ తన సిబ్బందితో కలిసి మంగళవారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంపై దాడి చేసి టిపిఓ మణిహారికను అదుపులోకి తీసుకొని, బాధితుడి లంచంగా ఇచ్చి రూ.4.లక్షలను సీజ్ చేసి కార్యాలయంలో ఉన్న డాక్యుమెంట్లన్నింటిని పరిశీలించారు. అదే సమయంలో మణిహారిక ఉంటున్న అల్కాపూరిలోని ఆమె ఇంటిపై కూడ దాడి చేసిసోదాలు జరిపారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఈ సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ అవినీతి నిరోధక శాఖ డిఎస్‌పి గంగసాని శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల గ్రామానికి చెందిన వినోద్ వారం రోజుల క్రితం నార్సింగి టిపిఓ మణిహారిక లంచం అడుగుతుందని ఫిర్యాదు చేశారు. వినోద్ తన 500గజాల స్థలానికి చెందిన ఎల్‌ఆర్‌ఎస్ సర్టిఫికెట్ క్లియరెన్స్ చేసేందుకు నార్సింగి టిపిఓ మణి హారికను కలిశాడు. ఈ పని చేసేందుకు ఆమె తనను రూ.5.లక్షలు డిమాండ్ చేస్తుందని మా దృష్టికి తీసుకు వచ్చాడు. వినోద్-టిపిఓల మధ్య 4,50,000లకు బేరం కుదిరింది. ఇందులో మంగళవారం రూ.4.లక్షలు వినోద్ నార్సింగి మున్సిపల్ కార్యాలయంలోని టిపిఓ మణిహారికకు అందజేశాడు. వెంటనే మేము వెళ్లి ఆమెను, ఆమె తీసుకున్న డబ్బులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని డిఎస్‌పి శ్రీధర్ వివరించారు.

కాళేశ్వరం అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ డిమాడ్ చేశారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించకపోతే జిఒ సవరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు వెల్లడించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి చీఫ్‌గా ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షకోట్ల అవినీతి జరిగినట్లు మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో దోషులను శిక్షిస్తామని, హవాలా మార్గం ద్వారా విదేశాలకు తరలించిన వేల కోట్ల రూపాయలను తిరిగి రప్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 90 రోజుల్లో ఏమీ జరగలేదన్నారు. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసిన తర్వాత కాళేశ్వరంలో జరిగిన అవినీతిని బయటకు తీయలేదని, ఒకవైపు ఘోష్ కమిటీని ఏర్పాటు చేసినా, మరోవైపు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలోని బ్యారేజీలకు బుంగలు పడ్డాయి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధిత సమాచారం కూడా ఇవ్వకుండా, వారి సలహాలు పట్టించుకోకుండా వ్యవహరించారు. ఒక కేసు మీద ఇన్వెస్టిగేషన్ ప్రారంభించినప్పుడు సంబంధిత ఆధారాలను చెడగొట్టడం ప్రథమ నేరమని, ఘోష్ కమిషన్ ఏర్పడిన తర్వాత మూడు బ్యారేజీల్లో ఆధారాలు లేకుండా రిపేర్లు చేయించారని ఎన్‌డిఎస్‌ఏ క్లియర్‌గా పేర్కొన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేది ఒకటి చేసేది మరొక్కటి అన్నారు. లక్షకోట్లకుపైగా అవినీతి జరిగిందని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విలువ రూ. 12 వేల కోట్లు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. మిగతా లక్షల కోట్లకి సంబంధించి స్పష్టత చెప్పలేదని, పదుల సంఖ్యలో బ్యారేజీలు, వందల సబ్ స్టేషన్లు, పంపుహౌస్‌లు అనేక అంశాల్లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. ఈ అంశాలపై సిబిఐ విచారణ జరగలేని విధంగా జిఒ జారీ చేశారు. కాంగ్రెస్‌పార్టీ బిఆర్‌ఎస్‌ను కాపాడే ప్రయత్నంలో భాగంగా మూడు బ్యారేజీలపై మాత్రమే విచారణకు అప్పగిస్తూ జిఒ ఇచ్చారు. జిఒలో టర్మ్స్ అండ్ రిఫరెన్స్‌ను ఎందుకు చేర్చలేక పోతున్నారని ప్రశ్నించారు. టెండర్లు లేకుండా ఇచ్చిన వేలకోట్ల రూపాయల విలువ కలిగిన కాంట్రాక్టులు, నాణ్యత లేకుండా పనులు చేసిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఎందుకు మెన్షన్ చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, కేవలం రాజకీయ లబ్ధిపొందే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అన్ని అవినీతి అంశాలపై సిబిఐ పూర్తి విచారణ జరగాలంటే జిఒలో సవరణ తప్పనిసరి. లేదంటే కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు కుమ్మక్కు అయినట్లే అని భావించాల్సి వస్తుందన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

అమరవీరుల స్తూపానికి నివాళర్పించి నిరసన తెలిపిన మాజీ సర్పంచ్‌ల జెఎసి

హైదరాబాద్,సెప్టెంబరు 9, ప్రభాతవార్త: తెలంగాణ పంచాయతీరాజ్ మంత్రి పదవికి గౌరవం దక్కేలాగా గ్రామ పంచాయతీలకు అభివృద్ధికీ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్‌ల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘన్ పార్కులోని అమర వీరులు స్థూపానికి నివాళర్పించి తమ నిరసన తెలిపింది. సిఎం రేవంత్‌రెడ్డి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసి గ్రామాభి వృద్ధికి తోడ్పడాలని జేఏసి సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలుతున్నా గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం గాంధీ మహాత్ముడి కలైనగ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచే విధంగా కాంగ్రెస్‌పాలన ఉందన్నారు. దేశంలోనే ఇక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ అభివృద్ధి చేసిన సర్పంచులుపెండింగ్ బిల్లులురాకపోవడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వం హత్యలే అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు అదేవిధంగా పంచాయతీ సెక్రెటరీ మా బిల్లులు చెల్లించాలి అని వాళ్ల కూడా మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బిల్లులు చెల్లించాలని అడుగుతే అరెస్టులతో భయపెట్టించడం ఇదే నా ప్రజా ప్రభుత్వం ?ఇదే నా ప్రజా పాలనాని ఆయన నిలదీశారు. అధికారంలోకి రాక ముందుకు ఒక మాట అధికారంలోకి వచ్చినంక మరొక మాట మాట్లాడడం ఈ పాలకుల మాటలు కాదన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖకు నిధులు ఇచ్చి పంచాయతీరాజ్ శాఖకు గౌరవం దక్కించాలన్నారు. ఇప్పటికే గ్రామాలు అపరిశుభ్రత పేరుకు పోయి అంటువ్యాధులు విజృంభించే పరిస్థితులు ఉన్నాయని, గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కేశబోయిన మల్లయ్య అంజయ్యగౌడ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ నియమితులయ్యారు. ఈ పదవిలో వున్న నంబాల కేశవరావు ఊరఫ్ బసవ రాజు అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించడంతో ఆ స్థానం ఖాళీగా వుండడం తెలిసిందే. ఆయన స్థానంలో ఎవరిని నియమిస్తారనే దానిపై కొన్ని నెలలుగా ఉత్కంఠ నెలకొనగా దీనికి ఆ పార్టీ మంగళవారం తెరదించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పిరి దళిత సామాజికవర్గానికి చెందిన వారు. 1980లో దుబాయ్‌లో ఉద్యోగం చేయగా 1984లో నక్సలిజంవైపు మళ్లి బస్తర్ ఉద్యమంలో వెళ్లారు. ఈ సమయంలో రాడికల్స్ యూనియన్‌లో చేరారు. ఎస్ఆర్ఆర్ కాలేజి పూర్వ విద్యార్థి అయిన తిరుపతి మావోయిస్టు పార్టీ అగ్రనేత గణపతికి ప్రియ శిష్యుడుగా పేరొందారు. చంద్రబాబు నాయుడుపై అలిపిరి వద్ద జరిగిన దాడికి స్కెచ్ వేసిన నలుగురు మావోయిస్టు అగ్రనాయకుల్లో తిరుపతి కూడా ఒకరు.

హరీష్‌రావు మానసిక పరిస్థితి బాగోలేదు

భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: హరీష్ రావు మానసిక పరిస్థితి సరిగా లేక గ్రూప్ 1 విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అడ్డోగులుగా కామెంట్స్ చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్‌ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియమకాల పేరుతో తెచ్చుకున్న రాష్ట్రం మనది పదేండ్ల కాలంలో మీరు అధికారంలో వుండి ఏం చేశారు ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసింది మీరుకాదా అని అడిగారు. డిఎస్‌సి, గ్రూప్1, 2, 4పరీక్షలు పెట్టని మీరు ఈ రోజు మాట్లాడుతున్నారా అని నిలదీశారు. టిజిపిఎస్‌సి పరీక్ష పేపర్లు అమ్ముకుంది మీరు కాదా అని ఆరోపించారు. జిరాక్స్ సెంటర్ల వద్ద, పల్లిబటానిలకు పరీక్ష పేపర్లు అమ్ముకోలేదా దరిద్రపు పాలన చేసింది మీరు కాదా హరీష్ రావు అని ఆయన ధ్వజమెత్తారు. హైకోర్టు తీసుకున్న నిర్ణయం ఎంటీ రీవాల్యుయేషన్ చేయ్యాలంది. అది వీలు కాకుంటే మళ్లీ పరీక్ష నిర్వహించమని చెప్పింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకుం టది. మీకు ఓట్లు వేయనందుకు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా అడ్డు పడుతున్నారని ఆరోపించారు.

చర్లపల్లి డ్రగ్ తయారీపై ఎక్సైజ్‌తో విచారణ

సీజ్‌చేసిన బెల్లం రైతులకు విక్రయించే అంశంపై పరిశీలిస్తాం

మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,సెప్టెంబరు 9,ప్రభాతవార్త: చర్లపల్లిలోని డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీ కేసులో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం నివేదిక ఆధారంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గాంధీభవన్‌లో మంగళవారం మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించి అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని విన్నపాలు అధికంగా వచ్చాయని ఆయన వివరితంచారు. ధరణి సమస్యలు , పాస్ పుస్తకాల ఇష్యూ పై ఎక్కువ దరఖాస్తులు రాగా వాటిని ఆయా పరిధిలోని అధికారులను చట్టబద్ధంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశామని తెలిపారు. సీజ్ చేసిన నల్లబెల్లాన్ని రైతులకు తక్కువ ధరకు కేటాయించాలని రైతు కమిషన్ ఛైర్మన్ కొదండరెడ్డి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందించారు. రైతు కమిషన్ ప్రతిపాదనకు ఎక్సైజ్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఛైర్మన్ కొదండరెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కమిషన్ సభ్యులు భూమి సునీల్ తోపాటు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, కమిషన్ అధికారి హరివెంకట ప్రసాద్, ఆదర్శ రైతు కోటిరెడ్డి వున్నారు.

గ్రూప్-1 పోస్టుల కుంభకోణంపై సిబిఐచే విచారణ జరిపించాలి: పాడి కౌశిక్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు9: గ్రూప్ 1 పోస్టుల కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలని బిఆర్ఎస్ ఎంఎల్ఎ పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సిఎం రేవంత్ రెడ్డిపై సిబిఐ విచారణను కోరాలని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గ్రూప్ 1 పోస్టులను అమ్ముకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. సిఎంఒ ఆఫీసు నుంచి గ్రూప్1 పోస్టులు అమ్ముకున్నారని చెప్పారు. ఈ వ్యవహారంలో అక్రమాలు జరి గాయని కోర్టుకూడా చెప్పిందని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రూప్1 విషయంలో హైకోర్టు ఇచ్చినతీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని పేర్కొన్నారు. గ్రూప్1 మెయిన్స్ విషయంలో తప్పులు జరిగాయని హైకోర్టు నమ్మిందని, మెయిన్స్ రీ వాల్యుయేషన్ లేదా రీఎగ్జామ్ పెట్టాలని హైకోర్టు చెప్పిందని తెలిపారు.

గురుకుల సమస్యలను పరిష్కరించాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 9: రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురుకుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి ఆయన నివాసంలో కలిసి గురుకుల పాఠశాలల ప్రతినిధులతో కలిసి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. సమావేశంలో గురుకుల పాఠశాలల బాధ్యులు దిలీప్ రెడ్డి, నర్సయ్య, ప్రభాకర్, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌పాల్గొన్నారు. స్పందించిన మంత్రి గురుకుల సమస్యల పరిష్కారానికి హామీఇచ్చినట్టు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలిపారు.

పోలీసు నియామక మండలికి హైకోర్టు మొట్టికాయ

దళిత యువతి ఎనిమిదేళ్ల పోరాటం ఫలించిన వైనం

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రాష్ట్ర పోలీసు నియామక మండలి ఒంటెద్దు పోకడల కారణంగా ఎనిమిదేళ్ల పాటు న్యాయ పోరాటం చేసి న దళిత యువతికి ఎట్టకేలకు న్యాయం దక్కింది. కానిస్టేబుల్ పోస్టుకు నగరంలోని గౌలిగూడకు చెందిన సంగీత 2017లో సాయుధ బలగంలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యింది. అయితే అనేక కారణాలతో పోలీసు నియామక మండలి ఆమెను ఎంపిక చేయలేదు. దీనిపై ఆ యువతి ఎనిమిదేళ్ల పా టు హైకోర్టులో పోరాడగా ఆమెకు వెంటనే కానిస్టేబుల్ ఉద్యోగం ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం సర్కారును ఆదేశించింది. వాస్తవానికి గత మార్చి లోనే సింగిల్ బెంచ్ ఆమె నియామకానికి ఆదేశాలు ఇచ్చినా సర్కారు దీనిని సవాల్ చేసింది. దీనిపై విచారించిన చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడినధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సమర్థించింది. సంగీతకు స్థానిక దళిత కోటాలో ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం ఇవ్వాలనిధర్మాసనం ఆదేశించింది. పోలీసు నియామక మండలి గతంలోనూ అనేక మందికి ఇలా అన్యాయం చేయగా వారు న్యాయస్థానా ల్లో పోరాడి ఉద్యోగాలు పొందారు.

టాలివుడ్ ప్రముఖులను బెదిరిస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ అరెస్టు

హైదరాబాద్,సెప్టెంబరు 9,ప్రభాతవార: టాలీవుడ్ సినీ ప్రముఖులపై బెదిరింపులకు పాల్పడిన ఓ కానిస్టేబుల్ ను పోలీసులు అరెస్టు చేశారు. గత కొద్ది రోజులుగా డ్రగ్స్ కేసులో ఇరికిస్తానంటూ ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉమా మహేశ్వరరావు సినీ ప్రముఖులను వేధింపులకు గురిచేస్తున్నాడు. పలువురు సినీ ప్రముఖుల ఇంటికి వెళ్ళి..డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, లేదంటే ఇంట్లో డ్రగ్స్ దొరికాయని కేసు పెడతానని వేధిస్తున్నాడు. తాను పోలీస్ ఇన్స్పెక్టర్ అంటూ చెప్పుకొని వేధింపులకు పాల్పడుతుండటంతో భరించలేక హైదరాబాద్ పోలీసులకు సినీ ప్రముఖులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావును అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారిస్తున్నారు.

వివేకా హత్య కేసు విచారణ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: దివంగత మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసు విచారణ మంళవారం జరిగింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో తదుపరి విచారణ అవసరమా? లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వాలని కోరగా సిబిఐ తరపున వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు ఈ కేసులో తమ వాదనలను వినిపించేందుకు మరింతగడువు కావాలని విన్నవించారు.దీనిపై విచారించిన జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

రేపు ఎడ్ సెట్ సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు

ఆగస్టు 29 నుంచి ప్రారంభమైన కౌన్సెలింగ్

మొదటి విడతలో 9955 మందికి సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 9: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు రేపు(గురువారం) ప్రకటించనున్నారు. ఎడ్ సెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ఆగస్టు 29 నుంచి ప్రారంభించారు. గత నెల 29 నుంచి ఈ నెల 2 వరకు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకొని, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి అవకాశం కల్పించారు. అర్హులైన అభ్యర్థుల లిస్టును ఈ నెల 4న ప్రకటించగా వారికి ఈ నెల 5, 6 తేదీల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి రేపు(గురువారం) సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీట్లు పొందినవారు ఈ నెల 12 నుంచి 16 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడి కాలేజీల్లో 14,295 కన్వీనర్ కోటాసీట్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి విడతలో 17,151 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా వారిలో 9955 మందికి సీట్ల కేటాయింపు చేశారు.

అక్రమ నిర్మాణం చేపట్టిన భవనం ఇదే

'అల్లు' అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త: సినీపరిశ్రమకు చెందిన 'అల్లు' కుటుంబానికి జీహెచ్ఎంసీ అధికారులు షాక్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లో అల్లు బిజినెస్ పార్క్ పేరుతో భవనం ఉంది. ఈ భవనంపై అనుమతి లేకుండా ఉన్న నిర్మాణాలను ఎందుకు కూల్చివేయరాదో సమాధానం ఇవ్వాలంటూ జీహెచ్ఎంసీ సర్కిల్-18 అధికారులు నోటీసులు జారీ చేశారు. అల్లు కుటుంబ సభ్యులు రెండేళ్ల కిందట ఇక్కడ ఈ భవనాన్ని నిర్మించారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్‌లతోపాటు ఇతర సంస్థల కార్యాలయాల కార్యకలాపాలు ఇక్కడ కొనసాగుతున్నాయి. దాదాపు 1228 చదరపు గజాల ఈ స్థలంలో రెండు సెల్లార్‌లతోపాటు జీ ప్లస్ నాలుగు అంతస్థుల భవనానికి జీహెచ్ఎంసీ అధికారులు అనుమతినిచ్చారు. కాగా నాలుగో అంతస్థుపైన అక్రమ నిర్మాణాలు చేపట్టారు. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ సర్కిల్ -18 డీఎంసీ సమ్మయ్య విచారణకు ఆదేశించారు. అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను ఎందుకు కూల్చివేయరాదో సమాధానం ఇవ్వాలంటూ నోటీసులు అందజేశారు. కాగా దీనిపై అల్లు కుటుంబ సభ్యుల నుంచి ఇంతవరకు ఎలాంటి సమాధానం రాలేదని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

గ్రూప్-1పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

బిజెపి పోరాట ఫలితమే తీర్పు: రాంచందర్ రావు

హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: గ్రూప్-1పరీక్ష పత్రాల రీవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-1 నిర్వహణలో గందరగోళం సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న విషయాన్ని తాము మొదటినుంచి చెబుతున్నామన్నారు. కేవలం మొండిపట్టుకు పోయి వేలాదిమంది అభ్యర్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడిందని దుయ్యబట్టారు. నోటిఫికేషన్ విడుదల నుంచి ఆన్సర్‌షీట్స్ మూల్యాంకనం వరకు అన్నీ తప్పుడు విధానాలనే టిజిపిఎస్సిఅవలంభించిందని రాంచందర్‌రావు ఆరోపించారు. గ్రూప్-1 అభ్యర్థుల అభ్యర్థనలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని రాంచందర్ రావు విమర్శించారు. పరీక్ష నిర్వహణలో గందరగోళం,మూల్యాంకనంలో అవకతవకలపై అభ్యర్థులకు మద్దతుగా కేంద్రమంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌తోసహా పార్టీ ప్రజాప్రతినిధులు ప్రత్యక్షపోరాటం చేశారని గుర్తుచేశారు. గ్రూప్-1 నిర్వహణ ఎంత తప్పులతడకనో హైకోర్టు నిగ్గుతేల్చిందని అన్నారు. ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని నిరుద్యోగ జీవితాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆడుకోవద్దని ఆయన హెచ్చరించారు.

విద్యుత్ రంగంలో సంస్కరణలకు కమిటీల పునర్వ్యవస్థీకరణ

ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్కరణ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: విద్యుత్ రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను అమలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లను తయారు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్కరణ కమిటీని సర్కార్ ఏర్పాటు చేయగా, తాజా విద్యుత్ రంగంలో వివిధ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్కరణల కమిటీ (డీఆర్‌సీ) ఉండగా, దానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి మెంబర్/కన్వీనర్‌గా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యులుగా, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీలు ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర పంపిణీ సంస్కరణల కమిటీ పనిచేస్తోంది. ఈ కమిటీ ఆర్ఈఎస్ఎస్, డీడీజీజేవై, ఐపీడీఎస్ ఇతర కేంద్ర పథకాల్లో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుంది. తాజాగా విద్యుత్ రంగంలో పూర్తిస్థాయిలో ప్రణాళిక, సమన్వయం కోసం అపెక్స్ కమిటీ, పవర్ ట్రేడింగ్ కమిటీ, బ్యాలెన్సింగ్ అండ్ సెటిల్‌మెంట్ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. గతంలో ఈ కమిటీలో ట్రాన్స్‌కో, ఉత్తర, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు ఉండేవారు. ఇప్పుడు తాజాగా ఈ కమిటీకి ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శిని చైర్మన్‌గా నియమించింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు సంబంధించిన అంశాలన్నింటిపై ఇక నుంచి ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి విధాన పరమైన నిర్ణయాన్ని తీసుకోనున్నారు. అలాగే పవర్ ట్రేడింగ్ కమిటీ చైర్మన్‌గా ట్రాన్స్‌కో ఆర్థిక విభాగం డైరెక్టర్, బ్యాలెన్సింగ్ సెటిల్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ట్రాన్స్‌కో కమర్షియల్ సెక్షన్ డైరెక్టర్ ఉండనున్నారు.

కాలగర్భంలో కలిసిపోయే పార్టీ బిఆర్ఎస్

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్,సెప్టెంబరు 9,ప్రభాతవార్త: తెలంగాణ పేరు చెప్పి ప్రజలను మోసం చేసి ప్రజాధనం వృధా చేయడంతో పాటు కాలగర్భంలో బీఆర్ఎస్ పార్టీ కలిసి పోతుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం సిఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పలనా ప్రాజెక్టు కట్టాం అని బీఆర్ఎస్ పార్టీ చెప్పుదాం?కాళేశ్వరం ప్రాజెక్టు ఎవరో బీఆర్ఎస్ చెప్పాలి? బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బెట్ డేట్ పార్టీ కేసిఆర్ ఎవరి సైడ్ ఉంటారో తెలవదు? అని అన్నారు.

అన్ని లైబ్రరీల్లో కాళోజీ చరిత్ర గ్రంథాలు

పలు ఉద్యమాలను ముందుండి నడిపించిన ప్రజాకవి: మంత్రి జూపల్లి

ఘనంగా కాళోజీ 111వ జయంతి ఉత్సవాలు

హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9 ప్రభాతవార్త: కాళోజీ తన జీవితకాలంలో జరిగిన ప్రతీ ఉద్యమాన్నీ ఊపిరిగా మార్చుకున్నారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ప్రాణం ఉన్నంతకాలం తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప ప్రజాకవి, ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపించిన చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయిన మహానుభావుడని, ఆయన జీవిత చరిత్ర గ్రంథాలనను రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతామని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ తెలంగాణలో జరిగిన గ్రంథోద్యమం, భాషోద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. బడి పలుకుల భాషకాదు మనకు పలుకుబడుల భాష కావాలని నిలదించారని చెప్పారు. ఆయన జీవిత చరిత్ర, రచనల గురించి వివరిస్తూ తెలంగాణ ఉద్యమకారులకు గొప్పస్పూర్తినిచ్చిన ఆయనను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలు, తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. విశ్వవిఖ్యాతిగాంచిన జాతీయ కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, విశిష్ట అతిథులు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, కాళోజీ ఫౌండేషన్ పొట్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, కాళోజీ పురస్కార స్వీకర్త ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. ముందుగా ప్రముఖ రచయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవిని ఘనంగా సత్కరించి కాళోజీ సాహితీ పురస్కారం ప్రదానంచేసిఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జూపల్లి మాట్లాడుతూ సమాజ గొడవను తన గొడవగా మార్చుకుని నా గొడవ పేరుతో రాసిన కవితలు సమాజానికి మార్గదర్శకాలుగా మారాయని తెలిపారు. సాహిత్యం కేవలం పుస్తకాల కోసం కాదు సమాజ మార్పు కోసమనే సత్యాన్ని గుర్తుచేస్తుందని, తెలంగాణ సాహిత్య వారసత్వం కవిత్వం, గేయాలు, వచనానికి పుట్టిల్లు సంప్రదాయ కళలు, జానపద గీతాలు సాహిత్య సంపదతో మన రాష్ట్ర ఎప్పుడూ ముందుంటుందని అ న్నారు. రచనలు, కవితలు, వ్యాసాలు, కార్టూన్లు సమాజంలో పరివర్తన తెచ్చేట వంటివన్నారు. అందుకే కవులు, రచయితలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. అయితే వీటిని సోషల్ మీడియా ద్వారా సమాజంలోని ప్రతీ ఇంటికి, వ్యక్తికీ చేరవేసేలా, సమాజంలో నెలకొన్న దుస్థితి, దుష్పరిణామాల్లో సక్రమ మార్పువచ్చేలా సాహితీవేత్తలు కృషిచేయాలన్నారు. రాష్ట్ర సాంస్కృతికశాఖ ఎల్లవేళలా పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు. చివరిగా కాళోజీ పురస్కార స్వీకర్త నెల్లుట్ల రమాదేవి కాళోజీ వంటి మహానుభావుడి పేరుమీద ప్రభుత్వ పురస్కారం పొందడం చాలా ఆనందంగా ఉందంటూ తన స్పందనను కొనసాగించారు.



కాళోజీ సాహితీ పురస్కారంతో నెల్లుట్ల రమాదేవిని సత్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, రియాజ్, బాలాచారి, శ్రీనివాసరావు తదితర అతిథులు

యూరియా వాడకాన్ని తగ్గించేందుకు శాశ్వత చర్యలు

రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు కల్పించాలి: కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: దేశంలో యూరియా వాడకాన్ని తగ్గించేలా కేంద్రం దీర్ఘకాల చర్యలు చేపట్టాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఆర్గానిక్ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి దేశంలో యూరియా వాడకాన్ని తగ్గించేలా దీర్ఘకాల చర్యలు చేపట్టాలని చెప్పారు. కనీసం 40-50 వ్యవసాయ భూములను ఎరువులపై ఆధారపడని సేంద్రియ పద్ధతులకు మార్చాలని, దీనికి తగ్గట్టు పెద్ద ఎత్తున రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో పామాయిల్ పై దిగుమతి సుంకాలను పెంచి పామాయిల్ రైతులను రక్షించాలని కోరుతుంటే దిగుమతి అయ్యే పత్తిపై సుంకాన్ని ఎత్తివేయడం కేంద్ర ద్వంద్వ వైఖరిని ప్రతిబింబిస్తోందన్నారు. కేంద్రం అసమర్థతతో దేశంలో ఇప్పటికే యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, కేంద్రం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వలన పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. అక్రమ హెర్బిసైడ్ టాలరెంట్ విత్తనాలపై కేంద్రం ఇప్పటికీ ఒక సమగ్ర విధానం తీసుకోకపోవడం దారుణం అన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అవసరమైతే దేశవ్యాప్తంగా రైతు సంఘాలతో కలసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. దేశీయంగా రామగుండం, కాకినాడ వంటి ప్లాంట్లు నిలిచిపోవడం, కేంద్రానికి ముందుచూపు లోపించడం వల్ల యూరియా సరఫరా కష్టమైందని, ఫలితంగా నిరసనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కనీసం 10 వ్యవసాయ భూమిని ఆర్గానిక్ ఫార్మ్స్‌గా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

వారం - వర్జ్యం

10-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ మ.3.38
రేవతి సా.4.03
వర్జ్యం : ఉ.10.19-11.47
దు.ఉ.11.41-మ.12.30
శుభసమయం: ఉ.6.30-7.15, సా.5.15-5.45
రాహుకాలం - మ.12.00-1.30

వార్తాఫలం

మేషం : వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన పరిస్థితి నెలకొంటుంది.

వృషభం: కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

మిథునం:అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణమైన శుభఫలితాలు మాత్రం చేతికి అందవు.

కర్కాటకం :విదేశీయానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా ముందుడుగు వేస్తారు.

సింహం: జీవిత భాగస్వామితో సామరస్యంగా వ్యవహరించి కుటుంబ వాతావరణాన్ని అనుకూలంగా మలచుకుంటారు.

కన్య :విద్యార్థినీ విద్యార్థులు విశేషమైన శ్రమ చేయవలసి ఉంటుంది. వాహనసౌఖ్యం.

తుల : శుభకార్యాలకు, సంఘంలో హోదా పెంచే కార్యక్రమాలకు అధికంగా ఖర్చుచేస్తారు.

వృశ్చికం: మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరుగడిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

ధనుస్సు: కీలక వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడినా పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

మకరం: ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది.

కుంభం: ఉద్యోగులకు విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

మీనం : రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు సామరస్యం వహించటం మేలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

పంటలకు సరైన ధర వచ్చేలా చర్యలు

రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: మార్కెట్లకు రైతులు తీసుకువచ్చే పంటలకు సరైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సూచించారు. మార్కెట్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ కమిటీలు చొరవ చూపాలని చెప్పారు. హైదరాబాద్ బాట సింగారంలోని పండ్ల మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ కు వివిధ ప్రాంతాల నుండి పంటల ఉత్పత్తులను తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి మార్కెటింగ్‌కు సంబంధించి ఎదురవుతున్న సమస్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా అక్కడ వున్న బత్తాయి మార్కెట్ యార్డును సందర్శించి బత్తాయి రైతులకు చెల్లించే ధరలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పని చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బత్తాయి సాగు క్రమేపి తగ్గుతోందని, బత్తాయి సాగు పెరగాలంటే రైతులకు సరైన ధర ఇచ్చి ప్రోత్సహించాల న్నారు. కాగా గత ప్రభుత్వం బాట సింగారంలో ఏర్పాటు చేసిన మార్కెట్ లీజ్ డబ్బులు చెల్లించడమే మార్కెట్‌కు భారంగా మారిందని కమిషన్ దృష్టికి అధికారులు తెచ్చారు. ఈ మార్కెట్ ను కోహెడకు తరలించే వరకు వరకు ఈ ఆర్థిక భారం తప్పదన్నారు.త

కాళోజీ నారాయణరావుకు అసెంబ్లీలో నివాళులు అర్పించిన చైర్మన్,స్పీకర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు9: పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా అసెంబ్లీ లాంజ్‌లో నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, శాసనపరిషత్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి.నరసింహా చార్యులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అసెంబ్లీ ఆవరణలో మండలి భవన పనులను పరిశీలించిన చైర్మన్, స్పీకర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు9: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలోని తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను మంగళవారం తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వినరసింహా చార్యులు పరిశీలించారు. ఈసందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా, వేగంగా పూర్తి చేసే బాధ్యత శాసన మండలి అధికారులకు అప్పగించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్ బి అధికారులు, ఆగా ఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

పిఇటిలకు టిజిటి స్కేల్ ఇవ్వాలి

మైనారిటీ గురుకుల సెక్రటరీకి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 9:గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల(పిఈటి)కు ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టిజిటి) పే స్కేల్ ఇవ్వాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శికి మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తరపున విజ్ఞప్తి చేసినట్టు సంఘం నాయకురాలు కనకదుర్గ, అనిత, గణేష్, శ్రీనివాస్, వినోద తెలిపారు. ప్రస్తుతం ఎస్‌జిటి పే స్కేల్ తీసుకుంటున్న 616 మంది పిఈటిలకు టిటిజి పే స్కేల్ ఇవ్వాలన్నారు.

ఆదాయం తెచ్చే శాఖల ఉద్యోగుల బదలీలకు పచ్చజెండా

ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమపార్జించే వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలకు సర్కార్ పచ్చజెండా ఊపింది. ప్రధానంగా మూడు శాఖలు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయడానికి అనుమతి ఇస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వేసవిలో ఉద్యోగుల సాధారణ బదిలీలు ఉంటాయని, బదిలీ చేపట్టాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. అయితే వివిధ కారణాలతో బదిలీలు సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో కనీసం ఆదాయం సమపార్జించే శాఖల్లో అయిన బదిలీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా ఆదాయం సమపార్జించే శాఖల్లో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి ఉద్యోగులను బదిలీ చేస్తుంటారు. దీని ద్వారా పారదర్శకత, ఒకే చోట ఉద్యోగులు పాతుకపోకుండా ఉండటం వంటి వాటిని నియంత్రిస్తోంది. ఈ నేపథ్యంలో బదిలీలకు ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలిసింది. ఈ బదిలీలకు సంబంధించి త్వరలో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి.

పెట్టుబడులతో తెలంగాణకు రండి

తిరుపూరు పారిశ్రామిక వేత్తలతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:తెలంగాణాలో దుస్తుల (అప్పెరల్) పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాల్సిందిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తమిళనాడులోని తిరుపూరు దుస్తుల తయారీపరిశ్రమల యాజమాన్యాలను ఆహ్వానించారు. ఇక్కడి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో వస్త్ర పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రపంచస్థాయి మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మంగళవారం మంత్రి తమిళనాడులోని కోయంబత్తూరు, తిరుపూరులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పారిశ్రామిక వర్గాలు, ఎగుమతిదారులతో మాట్లాడారు. అతిపెద్ద అప్పెరల్ తయారీ కేంద్రంగా తిరుపూరు గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందని ఆయన అన్నారు. 10 వేల దుస్తుల పరిశ్రమలతోనిట్ వేర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తిరుపూరులక్షల మందికి ఉపాధి కల్పిస్తోందనిప్రశంసించారు. దేశంలోని 90 శాతం దుస్తులు, క్యాజువల్ వేర్, స్పోర్ట్స్ వేర్, సాక్సులు, టోపీల లాంటివి కాటన్ ఉత్పత్తులు తిరుపూరు నుంచే ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. 1990 నుంచి తిరుపూరు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దుస్తులను ఎగుమతి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నాణ్యతతో కూడినరెడీమేడ్స్ తయారీకి అవసరమయ్యే లాంగ్ స్టేపుల్ (పొడవు పోగుల) కాటన్ తెలంగాణాలో సమృద్ధిగా అందుబాటులో ఉందని శ్రీధర్ బాబు వారికి వివరించారు. తెలంగాణా వ్యవసాయ, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాల్సిందిగా వారిని కోరారు. త్వరలో దీనికి సంబంధించిన సమాచారం అందజేస్తామని తెలిపారు. అందరితో చర్చించిన తర్వాత తెలంగాణా నూతన టెక్స్ టైల్స్ పాలసీని రూపొందిస్తామని వెల్లడించారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాల నేపథ్యంలో ఎగుమతులు దెబ్బతిన్నాయని, ఈ సమయంలోవస్త్ర పరిశ్రమ చేపట్టాల్సిన కార్యాచరణపైన కూడా చర్చించవచ్చని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన హీరో ఫ్యాషన్ గ్రూప్ (రామ్ రాజ్ కాటన్స్) చైర్మన్ కెఆర్ నాగరాజన్, ఎండీ సుందరమూర్తిలను ప్రత్యేకంగా కలిసారు.సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ (సిమా) సెక్రటరీ జనరల్ కె. సెల్వరాజ్, సంస్థ సభ్యులను తెలంగాణాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. సులభతరపారిశ్రామిక విధానాల అమలుతోతమ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. తిరుపూరు ఎగుమతిదారుల సంఘం గౌరవచైర్మన్ డా.ఎ. శక్తివేల్, అధ్యక్షుడు కెఎం.సుబ్రమణియన్, కార్యవర్గ సభ్యులు తితుకుమరన్, కుమార్ దొరైస్వామి, సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ కు చెందిన కె. సెల్వరాజ్, గోపీ కుమార్ (చంద్ర గ్రూప్), ప్రతినిధి ఎం. ప్రభుదామోదరన్(ఇండియన్ టెక్స్ ప్రెన్యూర్స్ ఫెడరేషన్ కోయంబత్తూరు) లతో శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. పెట్టుబడులతో వస్తే వారికి కావాల్సిన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తిరుపూరులోని నేతాజీ అప్పెరల్ పార్కును సందర్శించి ఇండస్ట్రీ ప్రతినిధులతో మాట్లాడారు. పర్యటనలో టిజిఐఐసి ఎండీ శశాంక, తెలంగాణా టెక్స్ టైల్స్, అప్పెరల్ (KMTP)విభాగం డైరెక్టర్ ధరణి కుమార్ కోగంటి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో భారీగా విద్యుత్ వినియోగం

రికార్డు స్థాయిలో 15906 మెగావాట్ల డిమాండ్

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖీ

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా, గతేడాది ఇదే నెల 20న నమోదయిన గరిష్ట డిమాండ్ 15570 మెగావాట్లు కాగా, ఈ నెల 8వ తేదీనే 15906 మెగావాట్లుగా నమోదయ్యింది. ముఖ్యంగా దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో గతేడాది వానా కాలం పంటల సీజన్ లో సెప్టెంబర్ 20న నమోదయిన 9910 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను తాజాగా ఈ నెల 8న 10450 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో, 203.38 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందని ఆ సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ వెల్లడించారు. పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజినీర్ల, సూపెరింటెండింగ్ ఇంజినీర్లతో మంగళవారం సీఎండీ ఫరూఖీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నానాటికి పెరుగుతున్న గృహ, పారిశ్రామిక విద్యుత్ వినియోగాలకు తోడు, ఈ వానా కాలం పంటల సీజన్ లో వ్యవసాయ వినియోగం కూడా భారీగా పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ జిల్లాల విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా వుంటూ, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. తాజాగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నీటి లభ్యతతో రాష్ట్ర వ్యాప్తంగా వానా కాలం పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. గత ఏడాది ఇదే సీజన్ తో పోల్చుకుంటే విద్యుత్ వినియోగం దాదాపు 50 శాతానికి మించి నమోదవుతుందని వెల్లడించారు. ప్రధానంగా దక్షి ణ డిస్కం పరిధిలోని జిల్లాల్లో దాదాపు రెట్టింపు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతుందని చెప్పారు. మరీ ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో గతేడాది ఇదే నెల 1వ తేదీన 13.6 మిలియన్ యూనిట్లుగా వున్న వినియోగం ఈ ఏడాది అదే రోజున 33.82 మిలియన్ యూనిట్ల వినియోగంతో దాదాపు 148 పెరుగుదలను నమోదు చేసిందని పేర్కొన్నారు. ఇదే విధంగా పలు జిల్లాల్లో వినియోగం భారీగా పెరుగుతున్నదన్నారు. దక్షి ణ డిస్కం పరిధిలో, ఈ ఏడాది అదనంగా దాదాపు 26 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం గ్రామీణ జిల్లాల్లో 4.92 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు వున్నాయని, ఎక్కడైనా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లో సమస్యలు ఏర్పడితే, వెంటనే మార్చేందుకు గాను తప్పనిసరిగా ప్రతి సర్కిల్ పరిధిలో తగినన్ని రోలింగ్ స్టాక్ లో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యుత్ అధికారులు తరచుగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ విద్యుత్ సామాగ్రి స్టోర్స్, ట్రాన్స్ ఫార్మర్ రిపేరింగ్ సెంటర్స్ విధిగా తనిఖీలు చేయాలని ఫరూఖీ ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డా నరసింహులు, శివాజీ, కృష్ణారెడ్డి, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో విదేశీయులపై పాక్ 'ఉగ్ర'టార్గెట్

ముంబాయి దాడి తరహాలో కుట్ర

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:హైదరాబాద్‌లో విదేశీయులపై పాక్ ఉగ్రవాదులు టార్గెట్ చేసే వీలుందని అందిన సమాచారంపై కేంద్రం అప్రమత్తమయ్యింది. ముంబాయి తాజ్ హోటల్‌పై జరిగిన దాడుల తరహాలో హైదరాబాద్‌లో విదేశీయులు బసచేసే ప్రాంతాలను ఉగ్రవాదులు ఇప్ప టికే రెక్కీ చేసినట్లు కేంద్ర నిఘా వర్గాలు గుర్తించడంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ), జాతీయ భద్రతా దళం (ఎస్ఎస్‌జి) డిజిలు హైదరాబాద్ లో ఆకస్మి కంగా పర్యటించారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమై హైదరాబాద్‌లోని విదేశీయులు విడిది చేసేస్టార్ హోటళ్లతో పాటు శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లనువారు దగ్గరుండి పరిశీలించారు. ఎన్ఐఎ డిజి సదానంద దత్త, ఎస్ఎస్‌జి డిజి శ్రీనివాసన్‌లు డిజిపి జితేదర్, నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డి, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఎస్ఐబి ఐజి సుమతి సహా కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ అధికారులతో భేటీ అయి అనేక అంశాలపై చర్చించారు.

టీమిండియాకు షాక్

ఒక్కొక్కరూ ఔట్

4 నెలల్లో ఐదుగురు రిటైర్మెంట్

న్యూఢిల్లీ: భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర కొనసాగుతోంది. నాలుగు నెలల్లో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ ఈ ఏడాది జనవరి 10న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు. అలాగే భారత వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇక భారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టీ20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కూడా టీ20 ప్రపంచ

కప్ 2024 తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. తాజాగా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈ నెల 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో, చివరి టెస్ట్ డిసెంబర్‌లో, చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

ఆట

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్..

క్వార్టర్ ఫైనల్స్‌కు జైస్మిన్

న్యూఢిల్లీ: ప్రపంచ బాక్సింగ్ కప్ అస్తానా బంగారు పతక విజేత, భారత్ బాక్సర్ జైస్మిన్ లంబోరియా రెండుసార్లు ఒలింపియన్ బ్రెజిల్‌కు చెందిన జుసిలెన్ సెర్కెరా రోమియుపై ఆధిపత్య విజయంతో క్వార్టర్ ఫైనల్ స్థానాన్ని బుక్ చేసుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 57 కిలోల విభాగంలో జైస్మిన్ రోమియోను మట్టి కరిపించింది. భారత బాక్సర్ గట్టి పోరాటం తర్వాత విజయం సాధించింది. లివర్‌పూల్‌లో, జైస్మిన్ మూడు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి 5-0 తీర్పును సాధించింది. దీంతో ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఇక ప్రపంచ బాక్సింగ్ కప్ రజత పతక విజేత అభినాష్ జామ్వాల్ కూడా పురుషుల 65 కిలోల రెండవ రౌండ్‌లో మెక్సికోకు చెందిన హ్యూగో బారన్‌పై 5-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని సజీవంగా ఉంచుకున్నాడు.

అయితే, మహిళల 54 కిలోల బరువు విభాగంలో సాక్షి 16వ రౌండ్‌లో టర్కీకి చెందిన హాటిస్ అక్బాస్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోవడంతో ఆమె ముగింపు పలికింది. పురుషుల 80 కిలోల విభాగంలో జోర్డాన్‌కు చెందిన హుస్సేన్ ఇయాషైష్‌ను ఓడించి భారత్‌కు చెందిన లక్ష్య చాహర్ క్లినికల్ ప్రదర్శనతో 16వ రౌండ్‌కు చేరుకున్నాడు. లక్ష్య దూకుడుగా బౌట్‌ను ప్రారంభించినా జోర్డాన్ ఆటగాడు రెండవ రౌండ్‌లో అంతరాన్ని తగ్గించగలిగాడు. అయితే, మూడవ రౌండ్‌లో భారత ఆటగాడు 5-0 ఆధిక్యతతో విజయం సాధించాడు.

ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

క్వార్టర్ ఫైనల్స్‌కు

నిఖత్ జరీన్

న్యూఢిల్లీ: ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన మహిళల 51 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన యుమా నిషినాకాను 5-0 తేడాతో ఓడించింది. 29 ఏళ్ల ఆమె తొలి రౌండ్‌లో ఉత్సాహభరితమైన సవాలును ఎదుర్కొంది కానీ నిషినాకా తన లయకు అంతరాయం కలిగించలేకపోయింది. జపాన్ బాక్సర్ మితిమీరిన క్లించింగ్‌కు రెండు పెనాల్టీ పాయింట్లు కూడా అందుకుంది. ఇది ఈ సంవత్సరం నిఖత్ యొక్క మొదటి అంతర్జాతీయ పోటీలో విజయం. కాగా మరో ముగ్గురు భారత మహిళా బాక్సర్లు పోడియం చేరుకోవడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉన్నారు. పురుషుల ఈవెంట్ 60 కిలోల విభాగంలో సచిన్, 75 కిలోలలో సుమిత్, 90+ కిలోల విభాగంలో నరేందర్ అందరూ తమ తమ పోటీలలో ఓడిపోవడంతో వారి ప్రచారం ముగిసింది. సచిన్ 1-4 తేడాతో కజకిస్తాన్‌కు చెందిన బిబార్స్ జెక్సెన్ చేతిలో ఓడిపోయాడు, సుమిత్ బల్గేరియాకు చెందిన రామి కివాన్ చేతిలో 0-5 తేడాతో, నరేందర్ 1-4 తేడాతో ఇటలీకి చెందిన డియెగో లెంజీ చేతిలో ఓడిపోయాడు. మహిళల 65 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో, నీరజ్ ఫోగట్ ఇంగ్లాండ్‌కు చెందిన సచా హిక్కీపై ధైర్యంగా పోరాడింది. కానీ 2-3 తేడాతో ఓడిపోయింది. నిఖత్ జరీన్ ఈ పోటీలో ముందుండడంతో, 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకోవడం రికార్డని చెప్పవచ్చు.

గ్రాండ్ స్విస్: పసికూన చేతిలో

గుకేష్ సంచలన ఓటమి

న్యూఢిల్లీ: గ్రాండ్ స్విస్ 2025, చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా చేతిలో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలన ఓటమి చెందాడు. గ్రాండ్ స్విస్‌లో 5వ రౌండ్‌లో మిశ్రా చేతిలో పరాభవం చెందాడు. 16 ఏళ్ల మిశ్రాతో జరిగిన మ్యాచ్‌లో గుకేష్ డ్రాతో సరిపెట్టుకోకుండా, విజయం కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు. అమెరికన్ అయిన మిశ్రా 12 సంవత్సరాల, 4 నెలల, 25 రోజుల వయసులో ఈ ఘనతను సాధించి చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే, గుకేష్ త్వరలోనే స్కోరును

సమం చేశాడు. అయితే డ్రాతో సరిపెట్టుకోవడానికి నిరాకరించిన గుకేష్ దాడిని మిశ్రాపైకి తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. ఈ ప్రక్రియలో అతను కొన్ని తప్పులు చేయడంతో ఓటమిపాలయ్యాడు. మరోచోట, ప్రజ్ఞానంద రమేష్‌బాబు కూడా ఐదవ రౌండ్‌లో ఓడిపోయాడు. మథియాస్ బ్లూబామ్ తెల్లటి పావులతో అతనికి షాక్ ఇచ్చాడు. ఓపెన్ విభాగంలో మరో చోట, నిహాల్ సరిన్ లియోన్ మెండోంకాతో జరిగిన అఖిల భారత పోరులో తన దేశ సహచరుడిని తెల్లటి పావులతో ఓడించి విజయం సాధించాడు. అర్జున్ ఎరిగైసి తెల్లటి పావులతో నికితా విటియుగోవ్‌పై కూడా విజయం సాధించగా, అభిమన్యు పురాణిక్ అధిక రేటింగ్ పొందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌ను ఓడించాడు. మరోవైపు ఇటీవల గ్రాండ్‌మాస్టర్‌గా పట్టాభిషేకం చేసిన దివ్య దేశ్‌ముఖ్, అదే సమయంలో షంసిద్దీన్ వోఖిడోవ్ చేతిలో ఓడిపోయింది.

నేషన్స్ కప్: ఒమన్‌పై భారత్ గెలుపు

న్యూఢిల్లీ: సిఎఎఫ్‌ఎలో నేషన్స్ కప్‌లో భారత్ చరిత్రలో తొలిసారి ఒమన్‌ను ఓడించింది. పెనాల్టీలతో భారత్ ఫుట్‌బాల్ జట్టు 3-2 తేడాతో ఒమన్‌ను ఓడించింది. నేషన్స్ కప్‌లో పెనాల్టీ షూటౌట్‌లో కెప్టెన్ గురుప్రీత్ సింగ్ సంధు అద్భుతమైన సేవ్ చేయడంతో భారత్ ఒమన్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. తజికిస్తాన్‌లో జరిగిన ఈ నేషన్స్ కప్‌లో అదనపు సమయంలో 1-1తో ముగిసిన తర్వాత పెనాల్టీలతో 3-2 తేడాతో ఉన్నత స్థానంలో ఉన్న ఒమన్‌ను ఓడించి, భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఉదాంత సింగ్ కుమామ్ 80వ నిమిషంలో చేసిన గోల్, జమీల్ అల్ యహ్మది 55వ నిమిషంలో చేసిన ఓపెనర్ ఆటను రద్దు చేసిన తర్వాత, 30 నిమిషాల అదనపు సమయం కూడా ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో భయంకరమైన పెనాల్టీ షూటౌట్ ద్వారా అంతా రద్దయింది. 96వ నిమిషంలో ఒమన్ డిఫెండర్ అలీ అల్ బుసైదికి రెడ్ కార్డు పడింది. పెనాల్టీలలో భారత్ తరపున లలియన్జువాలా చాంగ్టే, రాహుల్ భేకే, జితిన్ ఎంఎస్ గోల్స్ చేయగా, అన్వర్ అలీ స్పాట్‌కిక్‌ను సేవ్ చేసి ఉదాంత గోల్ చేయడంలో విఫలమయ్యాడు. ఇంతలో, ఒమన్ తరపున థాని అల్ రుషైది, ముహ్సెన్ అల్ గస్సాని మాత్రమే స్పాట్ కిక్‌లు సాధించారు. హరిబ్ అల్ సాది, అహ్మద్ అల్ కాబి తమ గోల్‌ను మిస్ అయ్యారు. అయితే గురుప్రీత్ సింగ్ సంధు నాటకీయ రీతిలో జమీల్ అల్ యహ్మది నుండి ఆట చివరి కిక్‌ను సేవ్ చేశాడు. రెండు జట్లు దాదాపు సమాన సంఖ్యలో అవకాశాలను పంచుకున్నాయి. భారత్ ఆడటం ప్రారంభించి వింగ్స్‌పై విక్రమ్ ప్రతాప్ సింగ్, లలియన్జువాలా చాంగ్టే ద్వారా ఎదురుదాడులు ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో పునఃప్రారంభమైన 10 నిమిషాల్లోనే గోల్ చేశాడు. రాహుల్ భేకే 80వ నిమిషంలో వేసిన లాంగ్ త్రోను డానిష్ ఫరూఖ్ హెడ్ ద్వారా ఫార్ పోస్ట్ వైపు ఫ్లిక్ చేశాడు, ఉదాంత వేగంగా వచ్చి సహజంగానే హెడర్ కొట్టి నెట్‌లోకి దూసుకెళ్లి గోల్ చేశాడు. ఇక అదనపు 30 నిమిషాల్లో భారత్ షూటౌట్‌లో 2-0 ఆధిక్యంతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

తులం 1.10 లక్షలు

బులియన్ చరిత్రలో కనివినీ ఎరుగని బంగారం రికార్డు ధరలు.. అదే దారిలో వెండి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: దేశంలో బంగారం ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయి. అమెరికా సుంకాలు, రష్యా అమెరికా యుద్ధం, నేపాల్ హింస వంటి వాటిప్రభావం బులియన్‌మార్కెట్‌కు సానుకూలంగా మారింది. దీనికితోడు ఈక్విటీ మార్కెట్లు సైతం ఈ వారంలో నత్తనడకలనే నడిచాయి. దీనితో ఇన్వెస్టర్లుసురక్షిత మార్గంగా బంగారంపై పెట్టుబడులను ఎంచుకున్నారు.

మంగళవారంక్కొరోజే తులం బంగారం లక్షా 10 వేలకు చేరింది. యాక్సిస్ మ్యూచువల్‌ఫండ్ నివేదికలను అనుసించి చూస్తే 2025లో గతచరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, ఔన్స్‌కి అంతర్జాతీయ మార్కెట్‌లో 3475 డాలర్లుగా ఉందని, వెండిధరలు కూడా ఔన్స్ ఒక్కింటికి 40 డాలర్లుగా నడుస్తోంది. ఈ రెండు విలువైన ఖనిజాలు కూడా ఏటికేడాది చొప్పున 35నుంచి 45శాతం పెరిగాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లుకూడా సురక్షిత విభాగాలనే ఎంచుకోవడంతో ఇపుడు బంగారం,వెండిపై పెట్టుబడులు పెరిగిపోయాయి. ఫెడ్‌రిజర్వుకూడా వడ్డీరేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు కూడా బులియన్ మార్కెట్‌ను ప్రభావితంచేసాయి. డాలర్ సూచీలో గడచిన ఫిబ్రవరి నుంచి 110 పాయింట్లు డాలర్ తగ్గి 99.7కి చేరింది. అమెరికా వ్యవసాయేతర గణాంకాలు కూడా నిరాశగా ఉన్నాయి. కేవలం 73 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించారు. 1.25 లక్షలమంది లక్ష్యం అయితే అధిగమించలేకపోయింది. దీనికితోడు డాలర్ మరింత క్షీణించగలదన్న అంచనాలు కూడా పెరగడంతో ఇపుడుబంగారంపై పెట్టుబడులు ఒక్కటే మార్గం అని బులియన్ నిపుణులు చెపుతున్నారు. డాలర్ క్షీణిస్తే బంగారం చౌకధరలకు మళ్లుతుందని ఇతర కరెన్సీల ఇన్వెస్టర్లుకూడా ఇపుడు ఇలాంటి అంశాలపైనే ఫోకస్ ఎక్కువ పెంచుతారని నిపుణుల అంచనా. అమెరికా ద్రవ్యోల్బణం 2.7శాతంగా జులైలో నమోదయింది.

ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను 60 బేసిస్‌పాయింట్లవరకూ ఈఏడాదిచివరినాటికత గ్గించవచ్చని, సెప్టెంబరులోనే 80శాతం రేట్‌కట్ అవకాశాలున్నట్లు కరెన్సీ నిపుణుల అంచనా. రెండోత్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతంపెరిగి 1249 టన్నులకు చేరింది. ఈటీఎఫ్‌లలో కూడా మొదటి అర్ధభాగంలోనే 400 టన్నులవరకూ పెట్టుబడులుపెట్టారు. కేంద్ర బ్యాంకులు నికరంగా 166 టన్నులు అదనంగా కొనుగోలుచేసారు. ఆభరణాలు వార్షిక పద్ధతిలోచూస్తే 357 టన్నులు వినియోగించారు. పారిశ్రామికంగా కూడా 680 మిలియన్ ఔన్సుల వినియోగం జరిగింది.



జేన్‌స్ట్రీట్ అప్పీళ్లను స్వీకరించిన శాట్!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: సెక్యూరిటీస్ అప్పిలేట్‌ట్రిబ్యులన్ అమెరికాకు చెందిన జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థలు దాఖలుచేసిన అప్పీలును విచారణకు స్వీకరించింది. హైఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ సంస్థగా ఉన్న జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థల నిఫ్టీ బ్యాంకుసూచీ ఆధారంగా లొసుగులను పట్టుకుని అవకతవకలకు పాల్పడటంతో సెబీ జేన్‌స్ట్రీట్‌సంస్థను ట్రేడింగ్‌నుంచి సస్పెండ్‌చేసింది. దీనిపై ముగ్గురుసభ్యులున్న శాట్ బెంచ్ సెబీని ఇందుకు సంబంధించి మూడువారాల్లోపు వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. వచ్చే విచారణను నవంబరు 18వ తేదీకి వాయిదావేసింది. దేశీయ డెరివేటివ్ మార్కెట్‌లో బోర్డు పరంగా సమస్యలున్నందున నవంబరు 18వ తేదీవరకూ విచారణకు అనుమతించింది. జేన్‌స్ట్రీట్ ప్రతినిదులు సెబీనుంచి వ్యక్తిగత విచారణకూడా ఈనెల 15వ తేదీకి వాయిదావేసింది. సెబీ తరపున సీనియర్ కౌన్సెల్ గౌరవ్ జోషి తన వాదనలు వినిపిస్తూ జేన్‌స్ట్రీట్ ఇప్పటికీ తన వివరణను సమాధానాన్ని దాఖలుచేయలేదని, జులై 3వ తేదీ వరకూ ఇవ్వకపోవడంవల్లనే ఎక్స్‌పార్టీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ సంస్థ ట్రేడింగ్ యాక్సెస్‌ను సస్పెండ్‌చేసినట్లు వివరించారు. సెబీ సంస్థ ఇందుకు సంబంధించి సంజాయిషీ నోటీసు కూడా ఇవ్వలేదని గుర్తుచేసారు. జేన్‌స్ట్రీట్ తమ ట్రేడింగ్ వ్యూహాల వివరాలను సెబీకి ఇవ్వాలని, ముసాయిదా నివేదికలు, మీటింగ్స్ మినిట్స్, సర్క్యులర్ల విశ్లేషణ వంటివాటిని చేయడానికి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని వెల్లడించారు. అప్పిలెంట్ల తరపున హాజరయిన సీనియర్ కౌన్సెల్ డేరియస్ ఖంబాటా తన వాదనలో ఎన్‌ఎస్, సెబీ సమీకృత నిఘావిభాగం దర్యాప్తులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదన్నారు.

పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఛార్జీల బాదుడు

ముంబయి, సెప్టెంబరు 9: ప్రభుత్వరంగంలో రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ కస్టమర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. కొన్ని సేవ లకు సంబంధించిన సర్వీస్ ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఛార్జీలను దసరా ముందు రోజు అంటే అక్టోబర్ 1 నుంచే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. కొత్త మార్పుల్లో లాకర్ ఛార్జీలు, స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీలు, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్, ఫెయిల్యూర్ ఛార్జీలు, నామినేషన్ ఛార్జీలు ఉన్నాయి.

ప్రధానంగా లాకర్ తీసుకున్న వారిపై అదనపు భారం పడనుంది. బ్యాంకు ఉన్న ప్రాంతం, లాకర్ పరిమాణం వంటి కేటగిరీల ఆధారంగా లాకర్ ఛార్జీలను పెంచింది. 5 గ్రామీణ కేటగిరీల్లో 3 కేటగిరీలకు లాకర్ రేట్లను మార్చకుండా ఊరట ఇచ్చింది. అన్ని 5 సెమీ అర్బన్ కేటగిరీల్లో మాత్రం ఛార్జీలు పెంచేసింది. వీటితో పాటు అర్బన్, మెట్రో సిటీల్లోనూ ఛార్జీలు పెంచడంతో పాటు వేరు వేరుగా ఉంటాయని తెలిపింది. అలాగే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఫెల్యూర్ నెలవారీ ఛార్జీలను కొత్తగా తీసుకొస్తున్నామని తెలిపింది. ప్రస్తుతం పీఎన్‌బీఐ ఒక్క ఇన్‌స్ట్రూమెంటుకు స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీ రూ.100గా ఉంది. అయితే, ఒకేసారి ఎక్కువ చెక్కులు జారీ చేస్తూ స్టాప్ పేమెంట్ రిక్వెస్ట్ చేసినట్లయితే ఆ ఛార్జీలు రూ.300లుగా ఉన్నాయి. అయితే, ఇప్పుడు దానిని రూ.500 లకు పెంచారు. ఒక్క రిక్వెస్ట్ అయితే ఛార్జీలు రూ.100గానే ఉంటాయి 3 ఆపైన చెక్కులు జారీ చేసి రిక్వెస్ట్ చేస్తే మాత్రం ఇకపై రూ.500 పైన ఛార్జీలు కట్టాలి. లాకర్ పరిమాణం, బ్రాంచ్ ప్రాంతం బట్టి ఛార్జీలను పెంచింది పీఎన్‌బీ. వచ్చే సంవత్సరం రెంటు బకాయిలకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. చిన్న లాకర్లకు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000గానే ఉంటారు. సెమీ అర్బన్ ప్రాంతంలో అయితే రూ.1250 నుంచి రూ.1500లకు పెంచారు. ఇక అర్బన్, మెట్రో ప్రాంతాల్లో రూ.2000 స్థిరంగానే ఉంది. ఇక మధ్య స్థాయి పరిమాణం గల లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2200 నుంచి రూ.2500లకు పెంచారు. సెమీ అర్బన్ అయితే రూ.2500 నుంచి రూ.3 వేలకు పెంచారు. మెట్రో ప్రాంతాల్లో రూ.3500 నుంచి రూ.4 వేలకు పెంచారు. ఇక పెద్ద లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 నుంచి రూ.4 వేలకు పెంచారు. సెమీ అర్బన్ రూ.3 వేల నుంచి రూ.5000 చేశారు. అర్బన్ ఏరియాల్లో రూ. 6500గా నిర్ణయించారు. మెట్రో ప్రాంతాల్లో రూ.5500 నుంచి రూ.7 వేలకు పెంచారు. వీ లార్జ్ లాకర్ల ఛార్జీల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఏ మార్పు లేకుండా రూ.6000 గా ఉంది. సెమీ అర్బన్ ప్రాంతంలో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పెంచారు. అర్బన్ ఏరియాలో రూ.8500, మెట్రో ప్రాంతాల్లో రూ.9000 పెంచారు. ఇలార్జ్ లాకర్లు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, సెమీ అర్బన్ రూ.10,500, అర్బన్ ఏరియా రూ.11 వేలు, మెట్రోలో రూ.12 వేలుగా ఛార్జీలు పెంచారు. లాకర్ తీసుకునే సమయంలో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రామీ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఈ ఛార్జీలు రూ.200, అర్బన్ మెట్రో ప్రాంతాల్లో రూ.500గా ఉన్నాయి. కొత్త ఛార్జీల ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అన్ని సైజుల లాకర్లకు రూ.200, స్మాల్, మీడియం లాకర్లు అర్బన్, మెట్రో ప్రాంతాల్లో అయితే రూ.500గా నిర్ణయించారు. ఇక అర్బన్, మెట్రో నగరాల్లో లార్జ్, వెరీ లార్జ్, ఎక్స్ట్రా లార్జ్ లాకర్లకు రూ.1000కి పెంచారు. ఇక నామినేషన్ ఛార్జీలను రూ.100గా నిర్ణయించారు.

స్టాక్ సూచీలకు టెక్ కంపెనీల జోష్



ముంబయి, సెప్టెంబరు 9: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఐటి షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈనెల 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబాక్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ సంకేతాలివ్వడంతో ఇన్ఫోసిస్‌షేర్లు రాణించాయి. టిసిఎస్, హెచ్‌సిఎల్ షేర్లుకూడా సూచీలకు మద్దతిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్లవద్ద లాభాల్లోప్రారంభం అయింది. రోజంతా అదేజోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్లవద్ద గరిష్టాన్ని చేరుకున్న సూచీ చివరకు 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ కూడా 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్దముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.10గా చెలామణి అయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, ఆదాని పోర్టులు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్ అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్‌షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో కోస్పి, హ్యాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే జపాన్ నిక్కీమాత్రం నష్టపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌ధర 66.55 డాలర్లవద్దట్రేడ్ అవుతుంటేబంగారం ఔన్స్ ఒక్కింటికి 3653.04 డాలర్లవద్ద కొనసాగుతోంది.

వాణిజ్యం

భారీగా పెరగనున్న

విమాన ఛార్జీలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9: విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం భారం కస్టమర్లపై పడుతోంది. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకుంటే అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చన్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.